


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 30, జులై 2023 16 పేజీలు




జలదిగ్బంధంలో లోతట్టు గ్రామాలు

రహదారులపై వరద ప్రవాహం ..

స్తంభించిన ప్రజా రవాణా

అర్ధరాత్రి వరకు మరింత ఉధృతి..

ఆపై శాంతించనుందా ..?

పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న ప్రజలు

వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనకు క్యూ కట్టిన ప్రజాప్రతినిధులు

హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించిన జిల్లా మంత్రి పువ్వాడ

మీతోనే మేమున్నాం భయం వద్దు : ఎంపీ నామా

వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎల్పీ నేత సుడిగాలి పర్యటన

ప్రజలనే కాదు .. భద్రాద్రి రాముడిని మోసం చేసిన సీఎం కేసీఆర్ ..భట్టి

అన్నం కోసం రోడ్లుక్కెన పునరావాస కేంద్రాల్లోని నిర్వాసితులు

అధికార పార్టీ .. ప్రతిపక్ష పార్టీ ప్రజాప్రతినిధుల విమర్శల వార్

# క్షణ క్షణం భయం భయం

భద్రాద్రి ఏజెన్సీ ప్రజల పరిస్థితి గడియకో గండంగా మారింది. మూడో ప్రమాద హెచ్చరికను దాటి ఉగ్రరూపాన్ని దాల్చిన గోదావరి గంటకో అడుగు పెరుగుతూ నిద్రకు దూరం చేస్తోంది. దీంతో క్షణం క్షణం భయంభయంగా బతుకులీడ్చడం స్థానిక ప్రజల వంతయ్యింది. భద్రాచలం వద్ద శనివారం రాత్రి 11గంటల సమయంలో 56.1 అడుగులకు చేరిన గోదావరి అదే ఉధృతితో తన ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తూనే ఉంది. గత మూడు రోజుల నుండి మొదటి ప్రమాద హెచ్చరికను దాటి రెండవ ప్రమాద హెచ్చరికతో ప్రవహిస్తూ శుక్రవారం రాత్రి 8.43 గంటలకు చివరి ప్రమాద హెచ్చరికను అధిగమించింది. అక్కడ నుండి క్రమక్రమంగా గోదావరి పెరుగుతూ లోతట్టు ప్రాంతాలలోకి, జాతీయ రహదారులపై ప్రవహిస్తూ అనేక గ్రామాలను ముంపునకు గురిచేసింది. భద్రాచలం ప్రభాతవార్త

## కొనసాగుతున్న చివరి ప్రమాద హెచ్చరిక



2 లో..



## మున్నేరు కష్టాలకు శాశ్వత పరిష్కారం

రూ. 147 కోట్లతో కాంక్రీట్ వాల్ నిర్మాణం

కాంగ్రెస్ నేతల కల్లబొల్లి మాటలు నమ్మవద్దు

మీ ఏలుబడిలో ఏం వెలగబెట్టారో ముందు చెప్పండి

మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త

ఖమ్మం మున్నేరు వరద ముంపు బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని రవాణాశాఖమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. శనివారం నగరంలోని మున్నేరు ముంపు ప్రాంతాలైన వెంటేశ్వరనగర్, పద్మావతినగర్, బొక్కలగడ్డ, మోతీనగర్‌లోని వరద బాధితులకు పువ్వాడ పౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన నిత్యావసర సరుకులు, స్థానిక కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు ఆధ్వర్యంలో సమకూర్చిన ఆరు రకాల కూరగాయలను మంత్రి పువ్వాడ పంపిణీ చేశారు. పువ్వాడ ఫౌండేషన్, మమత ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంపును మంత్రి ప్రారంభించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా మున్నేరు ఉధృతిని చూశామని, అయిన ఎక్కడ ఎలాంటి ప్రమాదం లేకుండా ప్రజలందరినీ కాపాడుకు న్నామని అన్నారు. ఇంట్లో నష్టపోయిన

2వ పేజీలో...



9వ పేజీలో...

## బాధితులకు మెరుగైన వసతులు

ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

## భద్రాద్రి రాముడిని సైతం మోసం చేసిన సీఎం కేసీఆర్

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత భట్టి విక్రమార్క శనివారం భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని వరద ముంపు ప్రాంతాలను పరిశీలించి ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. కొత్తగూడెం - భద్రాచలం మధ్యన కిన్నెర సాని నది బ్రిడ్జిపై నుండి గోదావరిలోకి కొట్టు కుపోయిన నాగారం చెక్ డ్యాంను పరిశీలించారు.

16 లో..



కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత భట్టి విక్రమార్క

# క్షణ క్షణం.. భయం భయం

(మొదటి పేజీ తరువాయి..)

గోదావరి ఉప్పొంగడంతో గౌతమీ నది తీరం వద్ద గల స్నానఘట్టాలు, కళ్యాణకట్ట, ఆంజనేయస్వామి గుడి సమీపంలోని అనుబంధ దేవాలయాలు వరద ముంపునకు గురయ్యాయి. గోదావరి ముంపును ముందుగానే పసిగట్టిన రాష్ట్ర ప్రభుత్వం అదికారులను అప్రమత్తం చేసి డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌ను రంగంలోకి దింపి లోతట్టు ప్రాంత ప్రజలను సుమారు 12వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించి ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఇప్పటికే అధికారులు గోదావరి భద్రాచలం నుండి ఇతర ప్రాంతాలకు వెళ్ళే జాతీయ రహదారులపై భారీ స్థాయిలో నీటిని ప్రవహించడంతో రహదారులన్ని భారికేడ్లతో దిగ్భంధం చేసి బందోబస్తు ఏర్పాటు చేశారు. భద్రాచలం -దుమ్ముగూడెం, చర్ల వైపు, భద్రాచలం - కూనవరం రహదారులు పూర్తిగా స్థంభించిపోవడంతో ప్రజారవాణా స్థంభించిపోయింది. తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దుల్లో రాకపోకలు స్థంభించిపోయాయి. ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామాల్లో నిత్యావసర వస్తువుల కొరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముంపు మండలాలైన కూనవరంలో శబరి ఉప్పొంగడంతో ఇటు గోదావరి, అటు శబరి నదుల వరద ఉధృతికి భద్రాచలం నుండి కూనవరం వరకు జాతీయ రహదారిపైకి అనేక చోట్ల వరద నీరు చేరుకుని గ్రామాలకు గ్రామాలు రహదారి సంబంధాలు తెగిపోయాయి. శబరి నది మరింత ఉప్పొంగడంతో కూనవరం, వీ.ఆర్.పురం మధ్యలో ఉన్న వారధిపై నుండి వరద నీరు ప్రవహిస్తుంది. గోదావరి బేసిన్‌లోని లక్ష్మీబ్యారేజ్ వద్ద వరద ఉధృతి తగ్గినది. లక్ష్మీబ్యారేజీ పూర్తి స్థాయి గేట్లు 85ను తెరిచి 10,43,840 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అయితే ఉదయంతో పోల్చుకుంటే సాయంత్రం 6 గంటలకు నెమ్మదించి సుమారు 1.3 మీటర్ల ఎత్తు తగ్గి ప్రవహిస్తుంది. అదేవిదంగా పేరూరు వద్ద కూడా వరద ఉధృతి తగ్గడంతో అర్ధరాత్రి వరకు గోదావరి వద్ద వరద 58 అడుగుల వరకు పెరిగి అనంతరం నీటి ప్రవాహం తగ్గే సూచనలు ఉన్నట్లు అధికారులు తెలియజేస్తున్నారు.

### -పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న వేలాది మంది ప్రజలు

జిల్లా కలెక్టర్ సూచనల మేరకు అధికారులు గోదావరి జలప్రళయంగా మారబోతుందని తెలియడంతో గత మూడు రోజుల నుండి లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. సుమారు 12వేల మంది నిర్వాసితులను 22 పునరావాస కేంద్రాలకు తరలించి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. చర్లలోని పునరావాస కేంద్రాలను రాష్ట్ర మంత్రి స్వయంగా పరీక్షించి తన చేతులమీదుగా భోజనాలు వడ్డించి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా భద్రాచలం, బూర్గంపహాడ్ మండలాల్లోని పునరావాస కేంద్రాలను పర్యటించారు. ఈ సందర్భంగా అదికారులను అప్రమత్తం చేస్తూ పునరావాస కేంద్రాల్లో నాణ్యమైన భోజనం, విద్యుత్ సౌకర్యం, ఆరోగ్య పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వరద పూర్తి స్థాయిలో తగ్గే వరకు పునరావాస కేంద్రాల్లోనే ప్రజలు ఉండాలని సూచించారు. వరద తగ్గిన అనంతరం పెద్ద ఎత్తున పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి అంటురోగాలు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులను నిర్వహించాలని ఆదేశించారు.

### -వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనకు క్యూ కట్టిన ప్రజాప్రతినిధులు

భద్రాచలం వద్ద గోదావరి వరద ఉధృతి పెరగడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న ప్రజలను ముమున్నామనే మనోధైర్యం కల్పించడానికి ఇటు అధికార పక్షం, అటు ప్రతిపక్షం మరో పక్క కమ్యూనిస్టు పార్టీలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. శనివారం నాడు బూర్గంపహాడ్ మండలంలోని ఏర్పాటు చేసిన బూర్గంపహాడ్ మార్కెట్‌యార్డ్, సారపాక బీపీఎల్ స్కూల్, నాగినేనిప్రోలు పాఠశాల తదితర పునరావాస కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ రేగా కాంతారావు, ఎంపీలు నామా నాగేశ్వరరావు, మాలోత్ కవిత, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పర్యటించారు. మరో పక్కన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్షనేత భట్టి విక్రమార్క కొత్తగూడెం నుండి మొదలుకొని కిన్నెరసాని, భద్రాచలంలోని కరకట్ట, విస్తా కాంప్లెక్స్, పునరావాస కేంద్రాలు, దుమ్ముగూడెం మండలంలోని సున్నంబట్టి గ్రామం, దుమ్ముగూడెం మండలంలోని పునరావాస కేంద్రాల్లో పర్యటించి ప్రభుత్వ వైఫల్యాలపై సంచలనాత్మక విమర్శలు చేశారు. అంతేకాకుండా స్థానికంగా కమ్యూనిస్టు పార్టీలు ప్రతి రోజు ముంపు కాలనీలలో పర్యటిస్తూ వాటికి చేదోడు .. వాదోడుగా ఉంటూ పునరావాస కేంద్రాల్లో ఎప్పటికప్పుడు సమస్యలపై గళమెత్తుతూ మీ వెంట మేమున్నామనే మనోధైర్యాన్ని కల్పిస్తున్నారు. ఈ విధంగా వరదల విపత్తు సమయంలో కూడా ఎన్నికల వాతావరణం కనిపిస్తుంది.

### -హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించిన జిల్లా మంత్రి పువ్వాడ

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో జిల్లామంత్రి పరిస్థితి ఇటు ఖమ్మం, అటు భద్రాద్రి మధ్యలో వరదలు .. అన్న చందాన తయారైంది. ఏ క్షణం ఎక్కడ ఉండాల్సి వస్తుందో ఆయనకే అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. అటు చూస్తే సొంత నియోజకవర్గంలో మున్నేరు ముంపు .. ఇటు చూస్తే యావత్తు రాష్ట్ర ప్రజలకు ఆందోళన కలిగించే గోదావరి ముంపుతో కంటి మీద కునుకు లేని రాత్రుళ్లు గడుపుతున్నారు. శనివారం నాడు భద్రాచలం చేరుకున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, వరదల సహాయక చర్యల ప్రత్యేకాధికారి అనుదీప్, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, ఎస్పీ వినీత్, ఏఎస్పీ పారితోష్ పంకజ్ వంటి అధికారులతో సమావేశం నిర్వహించి భద్రాచలంలోని బ్రిడ్జిపై నుండి గోదావరి ఉధృతిని సందర్శించి అనంతరం కరకట్టపై ఉన్న స్లూయిస్‌లను పరిశీలించి అదికారులకు తగు సూచనలు చేశారు. భద్రాచలం నుండి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించడానికి రోడ్డు మార్గాలు జలదిగ్భందం కావడంతో వరదల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎన్‌డీఆర్ఎఫ్ హెలికాప్టర్‌లో భద్రాచలం నుండి చర్ల వరకు ఏరియల్ సర్వే నిర్వహించారు. చర్లలో ఏర్పాటు చేసిన హెలిఫ్యాడ్ గ్రౌండ్ నందు దిగి అక్కడ నుండి చర్లలోని ముంపు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ముంపు ప్రాంత ప్రజల్లో మనోధైర్యం కల్పించారు. అదేవిదంగా తానే స్వయంగా పునరావాస కేంద్రాల్లో ఆహారం వడ్డించి మీకు అండగా ప్రభుత్వం ఉంది … మీ కష్టాల్లో మేముంటాం అని మనోధైర్యం కల్పించారు. అనంతరం అక్కడి నుండి బూర్గంపహాడ్ మండలం ఐటీసీ పీఎస్‌పీడీ గెస్ట్‌హౌస్‌కు చేరుకుని మండలంలో పర్యటిస్తున్న ఎంపీల బృందం,అధికారులతో సమావేశమై వరద నష్టంపై సమీక్ష నిర్వహించారు. వరద ఉధృతి మరింత పెరిగిన తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి వరదల అనంతరం తీసుకోవాల్సి న జాగ్రత్తలు గురించి తగు సూచనలు చేశారు.

### -మీతోనే మేమున్నాం భయం వద్దు .. ఎంపీ నామా

గోదావరి వరదలతో అత్యంత నష్టపోయే బూర్గం పహాడ్ మండలంలోని అనేక గ్రామాలను, పునరావాస కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావుతో కలిసి ఎంపీలు నామా నాగేశ్వరరావు, మాలోత్ కవిత, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత తదితరులు పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీ నామా మాట్లాడుతూ .. పునరావాస కాలనీలలో తలదాచుకుంటున్న వరద నిర్వాసితులకు మీ వెంట మేమున్నాం మన ముఖ్యమంత్రి కేసిఆర్ ఉన్నారు. మీకు ఎటువంటి ఇబ్బంది కలగదు .. మీకోసమే పనిచేసే ప్రభుత్వం ఉన్నదని మనోధైర్యాన్ని కల్పిస్తూ నిర్వాసితుల యొక్క సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.

### -ప్రజలనే కాదు .. భద్రాద్రి రాముడిని మోసం చేసిన సీఎం కేసిఆర్ ..భట్టి

భద్రాద్రి ప్రజలనే భద్రాద్రి రామున్ని సైతం మోసం చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్ అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కేసిఆర్‌పై ఘాటైన విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మొదటి సారి శ్రీరాముడి కళ్యాణానికి వచ్చి రూ.100 కోట్లు ఇస్తానని వాగ్ధానం చేసి 9 సంవత్సరాల తరువాత గోదావరి వరదల పర్యటనలో విజిట్ చేసి రూ.1000 కోట్లుతో ముంపు ప్రాంత వాసులకు పునరావాస కాలనీలు కల్పిస్తానని వాగ్దానం చేసి నేటికి రూ.1 పైసా ఇవ్వలేదని దుయ్యబట్టారు. స్థానిక ఎమ్మెల్యే ఎన్ని సార్లు శాసనసభలో వాగ్ధానాలపై ప్రశ్నించినా స్పందించకపోవడం దారుణమని, ప్రతి సంవత్సరం వరదలు వస్తున్నా .. ముందుగానే జాగ్రత్తలు తీసుకోకపోవడం ఈ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అని ధ్వజమెత్తారు. 90 శాతం గిరిజనులు నివసిస్తున్న ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేస్తూ అమాయక గిరిజనులను మోసం చేయడం, వాగ్దాలు ఇచ్చి మాట తప్పడం కేసిఆర్‌కే చెందుతుందని మండిపడ్డారు.

### -అన్నం కోసం రోడ్డుక్కెన పునరావాస కేంద్రాల్లోని నిర్వాసితులు

వరద ముంపుకు గురైన కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి నాణ్యమైన భోజనం మౌళిక వసతులు కల్పించాలని ఆదేశాలు ఇస్తూ పదే పదే ప్రకటనలు చేస్తున్న ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదనడానికి శనివారం నన్నపనేని మోహన్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలోని నిర్వాసితుల ఆందోళన నిదర్శనం. పునరావాస కేంద్రాల్లో పిల్లలు, వృద్ధులు, మహిళలు, అధిక శాతం ఉంటున్నారు. శనివారం నాడు సమయం మధ్యాహ్నం 2.30 గంటల వరకు భోజన వసతి కల్పించక పోవడంతో ఆకలితో అలమటిస్తూ పిల్లలు, మహిళలు, జాతీయ రహదారిపై కూర్చోని ఆందోళనకు దిగారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న నిర్వాసితుల పట్ల అధికారుల నిర్లక్ష్య ధోరణి విడనాడాలని నినదిస్తూ ధర్నా నిర్వహించారు. తక్షణమే స్థానిక ఆర్డీవో మాధవి సంఘటన స్థలానికి చేరుకుని భోజన వసతి కల్పించి సమస్య పరిష్కరించి ఇకపై ఇటువంటి తాత్సారం జరగదని హామీ ఇచ్చారు.

### -అధికార పార్టీ .. ప్రతిపక్ష పార్టీ ప్రజాప్రతినిధుల విమర్శల వార్

వరదలను ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలమైందని, ప్రభుత్వం మొద్దు నిద్ర వలనే రాష్ట్ర వ్యాప్తంగా భారీ స్థాయిలో ప్రాణనష్టం జరిగిందని సీఎల్పీ నేత మల్లుభట్టి విక్రమార్క భద్రాచలం వరద ప్రభావిత పర్యటన సందర్భంగా ఆరోపించారు. కేసిఆర్ ప్రభుత్వం, బీఆర్ఎస్ నాయకులు అవినీతిలో కూరుకుపోయి అధికారులను వారి సొంత పనులను పనిచేయించుకుంటూ పాలన గాలికి వదిలేశారని విమర్శించారు. భద్రాద్రి రాముడిని, భద్రాద్రి ప్రజలను బూటకపు వాగ్ధానాలతో సీఎం మోసం చేశాడని, స్థానిక మంత్రి వరద ప్రభావిత ప్రాంతాల్లో సమస్యలను గాలికి వదిలి సమీక్షలతో కాలక్షేపం చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్‌దేనని, ఇందిరమ్మ ప్రభుత్వంలో భద్రాద్రి అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని అన్నారు. ప్రతిపక్ష నాయకుడి విమర్శలపై స్థానిక మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పందిస్తూ … వరదలను సమర్ధవంతంగా ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం ఎదుర్కొంటుందని, కేసిఆర్ అనుక్షణం వరదలపై ఆరా తీస్తూ సూచనలు చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు గుర్తుకువచ్చినప్పుడు వరదల్లో సమయంలో సుడిగాలి పర్యటనకు వచ్చి అర్ధరహితమైన విమర్శలు చేయడం అలవాటైపోయిందని, రాత్రుళ్ళు, పగళ్ళు నిద్రాహారాలు మాని ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకుంటూ సమర్ధవంతంగా పనిచేస్తున్న అధికారులపై నోరు పారేసుకోవడం పద్దతి కాదని అన్నారు.

# మున్నేరు కష్టాలకు శాశ్వత పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి..)

నష్టాన్ని భర్తీ చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు. మున్నేరుకు రూ. 147 కోట్లతో ఆర్సిసి వాల్ నిర్మించేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లామని, త్వరలో వాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఇంతకాలం మీరు ఎక్కడికి పోయారు కేవలం రాజకీయాల కోసం వచ్చి మాట్లాడటానికి సిగ్గు ఉండాలని అన్నారు. ఎక్కడ ఎలాంటి విపత్తులు జరిగిన ముందు బీఆర్ఎస్ పార్టీ బరాబర్ ఉంటుందని స్పష్టం చేశారు. కనీసం కాకరకాయ పంచనివాడు మున్నేరుకు గోడ కట్టిస్తాడండ చాలా ఆశ్చర్యంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెపుతారు వారి మాటలు నమ్మకండి. వారి వల్ల అయ్యేది ఏమి లేదని, కొన్ని ఏళ్లు మీరు పరిపాలించారు కదా మరి ఏం వెలగబెట్టారో చెప్పాలన్నారు. ఎన్నికల ముందు డ్రామాలు ఆడటానికి వస్తున్నారు. వారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, మీరు కేవలం మీ స్వార్ధం కోసం ప్రజల కష్టాలను ఆసరాగా చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఖమ్మం ఎల్లలు తెలియని వారు నేడు రాజకీయం చేయడానికి వస్తున్నారని, కనీస అవగాహన ఉంటే ప్రజలకు మేలు జరిగేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు నల్లమల్ల వెంకటేశ్వరరావు, కార్పొరేటర్ అరుణ, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లీశ్వరి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాల్లో గల ముంపు ప్రజల ఆకలి కేకలు ..!

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలంలో గోదావరి వరద ప్రభావిత ప్రాంత ప్రజలను స్థానిక నన్నపనేని స్కూల్ నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి అధికారులు తరలించారు. ఇదిలా ఉండగా శనివారం మధ్యాహ్నం 3 గంటల వరకు కూడా పునరావాస కేంద్రాల్లో ఉంటున్న గోదావరి వరద బాధితులకు పునరావాస కేంద్ర సంబంధిత నిర్వహణ అధికారులు భోజనం పెట్టకపోవడంతో పిల్లలు, పెద్దలు, మహిళలు, వృద్ధులు రోడ్డుపై బైఠాయించి పునరావాస కేంద్రాల్లో ఉంటున్న ప్రజలపై అధికారుల నిర్లక్ష్య ధోరణి వీడాలని ధర్నాకు దిగారు.



వీరికి స్థానిక సీపీయం నాయకులు తోడయ్యారు. అధికారులు మంత్రి రాగానే పునరావాస కేంద్రాల్లోని ప్రజలను మరిచి మంత్రి వద్దకు వెళ్ళారని,కనీసం భోజనాలు కూడా పెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు మరలా పునరావృత్తం కాకుండా చూసుకుంటామని, ఇందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని ఆర్.డీ.వో మాధవి హామీ మేరకు ధర్నాను విరమించారు.

# ఘనంగా మొహరం పండుగ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

మొహరం పండుగ సందర్భంగా శనివారం ఖమ్మం నగరంలోని 39వ డివిజన్‌లోని దూది పిరి కొట్టం నందు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వన్ టౌన్ కన్వీనర్ మదూరి సైదా రావు, జానీమియా, త్రిలోక్, లాల్ జాన్ పాషా, మహిళా కమిటీ సభ్యులు, మాజీ మార్కెట్ చైర్మన్ డోలే లక్ష్మీప్రసన్న, తన్నీరు శోభారాణి, కొలనుపాక రమాదేవి, రాపోలు విజయలక్ష్మి పాల్గొన్నారు.

## తల్లాడలో మొహరం పండుగ వేడుకలు

*తల్లాడ, జులై 29, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో శనివారం మొహరం పండుగ సందర్భంగా పీర్ల ఊరేగింపు చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేసి, మహిళలతో కలిసి నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, తల్లాడ టౌన్ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, మైనార్టీ నాయకులు ఈసుబ్, ఎరిశెట్టి నాగన్న, రెడ్డిగూడెం రవి, పొన్నం కృష్ణయ్య, వడ్డే రామారావు, మాజీ ఎంపిటిసి జోసఫ్, చింతల నరేష్, కటికి కిరణ్, ఎర్రి కృష్ణారావు, దీవుల వెంకటేశ్వరరావు, జమల్, దొడ్డా శ్రీనివాసరావు, ఎండి. కమల్‌పాషా, షేక్ రఫి, ఎండి. యూనిస్, శ్రీనివాసరెడ్డి, పాండు రంగరాజు, మాగంటి బలరాం, నరుకుళ్ళ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు



పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న సీఐని సన్మానించిన పుట్‌ఫాత్ వ్యాపారులు

*సత్తుపల్లి, జూలై 29, ప్రభాతవార్త:*

సత్తుపల్లి సీఐగా విధులు నిర్వహిస్తూ అశ్వారావుపేటకు బదిలీ అయిన టి. కరుణాకర్‌ను పుట్‌ఫాత్ వ్యాపారుల సంఘం మరియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. పుట్‌ఫాత్ వ్యాపారుల సంఘం గౌవర అధ్యక్షులు మరియు ఆ సంఘం అధ్యక్షులు కంభంపాటి సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో బధీలీపై వెళ్తున్న సీఐ కరుణాకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్తుపల్లిలో దాదాపు రెండు సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన ఆయన శాంతి భద్రతల పరిరక్షణతోపాటు పేకాట, కోడివందాలు, గంజాయి వంటి స్మగ్లింగ్‌లు నివారించడంలో



ప్రత్యేక పాత్ర పోషించారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. విధి నిర్వహణలో సీఐ అన్ని వర్గాల ప్రజలతో తత్సంబంధాలు కొనసాగిస్తూ ఫ్రెండ్లీ పోలీసులా వ్యవహరిస్తూ నేరాలు నివారించడంలో ప్రత్యేక పాత్ర పోషించారని వారు అన్నారు. సత్తుపల్లి పట్టణంలో రోడ్డు మీద వ్యాపారాలు చేసుకొంటూ జీవించే చిరువ్యాపారుల ఆయన చూపించిన అభిమానం మరువలేనిదని కొనియాడారు. అదే విధంగా పేద ప్రజలకు సహాయం చేయడంలో సీఐ ముందు వరుసలో ఉన్నారని, స్టేషన్‌కు వచ్చినటువంటి వారికి తగు న్యాయం చేసి పేద ప్రజలను సైతం ఆదరించే వారని ఈ స oదర్భంగా సీఐ కరుణాకర్‌ను దండు మరియు సత్యనారాయణ కొనియడారు. ఈ కార్యక్రమంలో పుట్‌ఫాత్ వ్యాపారుల సంఘం ఉపాధ్యక్షులు, సహాయకార్యదర్శులు అక్కిరాజు శివ, ఐనంపూడి ప్రభాకర్,కృష్ణ, హెడ్ కానిస్టేబుల్ చెన్నారావు, హోం గార్డు వీరస్వామి, కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెద్ద పాడు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.


## ఏఐటియూసీ ఫిట్ కార్యదర్శిగా " కిషోర్"



*సత్తుపల్లి, జూలై 29, ప్రభాతవార్త:*

కిష్టారం ఓపెన్ కాస్టు ఏఐటియూసీ ఫిట్ కార్యదర్శిగా కిషోర్ మరియు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా అజ్మత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కిష్టారం ఓపెన్ కాస్టులో శనివారం జరిగిన కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ ట్రేడ్స్ మైన్స్ ఇంచార్జి సాంబమూర్తి, బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సుధాకర్, చంద్రయ్య, రాజేశ్వరరావుల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రేడ్ మైన్స్ ఇంచార్జి సాంబశివరావు, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జి గంగాధరని నాగేశ్వరరావు, ఈపీ ఆపరేటర్స్ ఇంచార్జి వారికి పైన తెలిపిన ఏఐటియూసీ సభ్యులందరికీ బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి భరణి అభినందనలు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



*చింతకాని ప్రభాతవార్త :*

మండల పరిధిలో నేరడ గ్రామానికి చెందిన కిన్నెర గోపాలరావుకు 15వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును గ్రామ ఉపసర్పంచ్ దూసరి గోపాలరావు శనివారం లబ్దిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మట్టా రవి, పెరిక ప్రభాకర్, పులిపాటి వెంకన్న, పులిపాటి విరబాబు, మట్టా నర్సింహరావు,అన్నపురెడ్డి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముంపుబాధితులకు ప్రభుత్వం శాశ్వత పునరావాసం కల్పించాలి



*అశ్వాపురం,జులై29,ప్రభాతవార్త.*

గోదావరి వరదముంపుకు గురైన బాధితులకు ప్రభుత్వం శాశ్వత పునరావాసం కల్పించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్రనాయకులు, అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ కమిటిసభ్యులు ముస్కు శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ మండలకమిటి శనివారం మండలంలో గోదావరి వరదలముంపుకు గురైన పాములపల్లి, బట్టీలగుంపు, కుమ్మరిగూడెం, రాంనగర్, బట్టా మల్లయ్యగుంపు, సుందరయ్యనగర్ గ్రామాలను సందర్శించింది. అనంతరం మిట్టగూడెంలోని పునరావాసకేంద్రంలో తలదాచుకుంటున్న బాధితులతో మాట్లాడారు. వరదలలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార ్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య, పినపాక నియోజకవర్గ విస్తారక్ కొండి ప్రభాకర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఉమ్మా సుధాకర్‌రెడ్డి, మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలి

*గార్ల, జులై29 ప్రభాతవార్త:*

ఎడతెరిపి లేకుండా కురిసిన భారివర్షాలకు మండల కేంద్రంలోని పుట్టకోటలోని రామాలయం వీధిలో నిరుపేద కుటుంబానికి చెందిన మస్న ప్రసాద్‌కు చెందిన పూరి గుడిసే, పెంకుటిల్లు కాస్త నానిపోయి కూలీపోయింది. చిన్నతనంలోనే తండ్రి చనిపోవడంతో ఉన్నత విద్యను అభ్యసించి తల్లి వికలాంగురాలైన చెల్లెను మేదరబుట్టలు, చాటలు, తినుబండారాలు అమ్ముకుంటు పోషించుకుంటున్నాడు. ఈక్రమంలో గత మూడు సంవత్సరాల క్రితం తల్లికూడ చనిపోవడంతో చెల్లికి అన్నితానై సక్రమంగా లేని పూరి, పెంకుటిల్లులోనే తలదాచుకుంటుండగా ఆకొద్దిపాటి ఇల్లుకాస్త వర్షాలకు నానిపోయి కూలీపోయింది. ఆశ్రయాన్ని కోల్పోయిన మాకుటుంబాన్ని ప్రభుత్వం ఆర్ధికంగా ఆదుకోవాలని, గృహలక్ష్మి పథకం కింద ఇల్లు నిర్మించిఇవ్వాలని ప్రసాద్, తనచెల్లి కళావతి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# నేరాలు-దారుణాలు

## అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టివేత



*ములకలపల్లి, జూలై 29 ప్రభాతవార్త :*

ఆటోలో క్వింటా బియ్యం అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన సంఘటన మూకమామిడిలో శనివారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఏఎస్సై పుల్లారావు తెలిపిన వివరాల ప్రకారం ములకలపల్లి మండలంలోని మూకమామిడి గ్రామానికి చెందిన బచ్చల కరుణాకర్ దమ్మపేట మండలం చీపురుగూడెం నుంచి మూకమామిడి గ్రామానికి ఆటోలో బియ్యం తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని ఆటోను తనిఖీ చేయగా క్వింటా బియ్యం ఉన్నట్లు గుర్తించి ఆటోను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఆటోను, బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పగించినట్లు ఏఎస్సై తెలిపారు.

## దగ్గుల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర



*తల్లాడ, జులై 29, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు దగ్గుల పెద్ద కృష్ణారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శనివారం జరిగిన దశదిన కర్మలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ గుండ్ల వెంకటి, పట్టణ అధ్యక్షులు జివిఆర్, సొసైటి డైరెక్టర్ దగ్గుల రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు అన్నదానం



*తల్లాడ, జులై 29, ప్రభాతవార్త*

మండల పరిధిలోని గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం 24వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వంద మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బొడ్డా వీరయ్య, బొడ్డా అప్పమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు నందిని హోటల్ బొడ్డా సత్యం, లత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ అధ్యక్షుడు ఎస్. శ్రీహరి, ఉపాధ్యక్షుడు డి. కృష్ణ, ప్రధాన కార్యదర్శి బి. కృష్ణారెడ్డి, గ్రామపంచాయితీ సిబ్బంది బాబురావు, పుల్లారావు, జి. రామకృష్ణ, టి. వెంకటేశ్వర్లు, కె. వెంకటేశ్వర్లు, ఎం. నర్సింహారావు, డి. సత్యం, విజయ, మల్లిక, డి. బాబురావు, వీరయ్య, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.




# వరద సహాయక చర్యల్లో శ్రీ నృసింహ సేవా వాహిని బృందంసేవలు

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:



గత సంవత్సరం వచ్చిన వరదల సమయంలో మొక్కవోని దీక్షతో కొన్ని లక్షల కుటుంబాలకు ఆసరాగా ఉంటూ వేల కుటుంబాలకు నిత్యవసర సరుకులు దుస్తులు పంపిణీ చేసి, అర్ధరాత్రి సమయాలలో సైతం వంట వండి వడ్డించిన నృసింహ సేవా వాహిని ఎంతోమంది గుండెల్లో స్థానాన్ని సంపాదించుకుంది. ప్రస్తుతం వరద సహాయక చర్యల్లో ముందుండి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాలలో నీట మునిగిన గ్రామాలను సందర్శించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి అన్నప్రసాదాన్ని అందించడం జరిగింది. ఒక్కరా ఇద్దరా నృసింహ భక్త కుటుంబం అంతా ఒక ఆర్మీలా పనిచేస్తుంది. గత సంవత్సరం వచ్చిన వరదల నుండి నేటి వరకు అలుపెరగని పోరాటం చేస్తూ తన బిడ్డలకు అండగా నిలబడుతూ సేవలందిస్తున్నది మన నృసింహ సేవా వాహిని, ఇంతటి గొప్ప సాహసోపేతమైన సేవలందిస్తున్న సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామికి, వారి బృందానికి ఎంతోమంది అభినందనలు తెలియజేస్తున్నారు.



# కరకట్ట బిజెపితోనే సాధ్యం

సారపాక, ప్రభాతవార్త:

మండలంలోని సారపాక బిపిఎల్ స్కూల్ నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాంలో ఉన్న వరద బాధితులను బీజేపీ నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఏనుగుల వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. డబుల్ ఇంజన్ సర్కారు రావాలని, కేవలం కేసీఆర్ మాటలతోనే తప్ప చేతలు ఉండవని, భారతీయ జనతా పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో గెలుస్తుందని, గెలిపించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారతీయ జనతా పార్టీ ఉండాలని, వారి ఆధ్వర్యంలో 6 నెలల్లోనే కరకట్ట నిర్మాణం చేసి, ఎత్తైన ప్రాంతంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వరద బాధితులకు కట్టించి ఇస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బాలు నాయక్, మండల అధ్యక్షుడు సాయి శ్రీను బీరకా, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేసుపాక శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ హోప్ ట్రైబల్ చిల్డ్రన్స్ హోమ్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విఫ్ రేగా

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండలంలోని వేపలగడ్డ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ హోప్ ట్రైబల్ హోమ్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్ల బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్యఅతిధిగా హాజరై, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, నిర్వాహకులతో కలిసి వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది.

# ఎమ్మెల్యే వీరయ్య పలుమార్లు ప్రభుత్వాన్ని హెచ్చరించిన విస్మరించిన ప్రభుత్వం

## -సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచల ప్రాంతానికి నేడు ఈ దుస్థితికి రావడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంమే కారణమని, మే నెలలో జరగాల్సి న వరద రివ్యూ మీటింగ్ జూన్, జూలైలో పెట్టి జిల్లా మంత్రి రాజకీయాలు చేస్తున్నాడని, భద్రాచలం ప్రాంత సమస్యల గురించి అసెంబ్లీ సాక్షిగా శాసనసభ్యుడు పొదెం వీరయ్య పలుమార్లు సీఎంకి చెప్పిన ముందస్తు చర్యలు చేపట్టడంలో ఈ ప్రభుత్వం విఫలమైంది తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత భట్టి విక్రమార్క మల్లు అన్నారు. భద్రాచలం కరకట్ట రామాలయం వద్ద స్లూయిజ్‌ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత భట్టి విక్రమార్క మల్లు పరిశీలించారు. స్లుయిజ్ మోటార్ల పనితీరు అడిగి తెలుసుకున్నారు. పాత మోటార్లు, అద్దె మోటార్లతో కాలం వెళ్లదీస్తున్నారని స్థానికులు తెలిపారు. సమయానికి మోటార్లు పనిచేయకపోవడం వలన భద్రాచలంలో ప్రతి ఏడాది వచ్చే గోదావరి వదరలకు రామాలయ దుకాణాలు, పరిసర ప్రాంతాలు తీవ్రంగా నష్టపోతున్నాయన్నారు. ముందస్తు చర్యలు చేపట్టకపోవడం వల్ల ప్రజలు తీవ్రమైన



ఇబ్బందులకు గురవుతన్నారని, పునరావాస కేంద్రాలకు ప్రజలను తరలించి, తిండి పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, జిల్లా మంత్రి పువ్వాడ అజయ్, ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు చేసే ఉతుత్తి పర్యటనల వల్ల ప్రజల సమస్యలు తీరవని విమర్శించారు. ఇప్పటికైనా ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన 1000 కోట్ల నిధులను విడుదల చేసి భద్రాచలం ప్రాంత ప్రజలకు శాశ్వత పరిష్కారాన్ని చూపాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, బలుసు నాగ సతీష్, అడబాల వెంకటేశ్వరరావు, తాండ్ర నరసింహారావు, బంధం శ్రీనివాస్ గౌడ్, సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు చింతరేల సుధీర్, ఎడారి ప్రదీప్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, మహిళా కాంగ్రెస్ నాయకులు వసంతాల రాజేశ్వరి, పందాల సరిత, తుమ్మల రాణి, పుట్ట జానకిరాణి, గౌరీ, ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి యూత్ కాంగ్రెస్ శ్రేణులు, మహిళా కాంగ్రెస్ శ్రేణులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గోదావరి ముంపు బాధితులను పరామర్శించిన

# సీఎల్పీ నేత భట్టి, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య

## -దుమ్ముగూడెంలో వరద పరిస్థితిని పరిశీలించిన సీఎల్పీ నాయకుడు

## -పడవపై ప్రయాణించి సున్నంబట్టి గ్రామస్తులను పరామర్శించిన భట్టి విక్రమార్క

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

సీఎల్పీ నాయకుడు మధిర శాసనసభ్యుడు భట్టి విక్రమార్క భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యలు శనివారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించి వరద బాధితులను పరామర్శించారు. భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపైకి గోదావరి వరద చేరుకోవడంతో ఏజెన్సీ ప్రాంతమైన నారాయణరావుపేట, లచ్చిగూడెం మీదుగా వారు దుమ్ముగూడెం మండల కేంద్రానికి చేరుకున్నారు. తొలుత నారాయణపేట గ్రామంలో ఆదివాసీలతో కలిసి వరి మొళ్ళల్లో నాట్లను వేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంగువాయిబాడువా పునరావాస కేంద్రంలో వరద బాధితులైన సున్నంబట్టి, ఎం.కాశీనగరం గ్రామస్తులను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రంలో బాధితులకు అందుతున్న సౌకర్యాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరద బాధితులకు ఇబ్బందులు కలుగకుండా వరదలు తగ్గేంతవరకు పునరావాస కేంద్రంలోనే ఉంచి అన్ని ఏర్పాట్లను చేయాలని ఆయన అన్నారు. గోదావరి చుట్టుముట్టిన సున్నంబట్టి గ్రామానికి పడవపై ప్రయాణించి గ్రామంలోనికి వెళ్ళారు. అక్కడ గ్రామస్తులతో మాట్లాడుతూ .. వర్షాలు, వరదలు పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు తెలిపారు. అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యశిభిరాలు నిర్వహించాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. దుమ్ముగూడెం తహసిల్దార్, మణిధర్, ఎంపీడీవో ముత్యాలరావు, సీఐ దోమల రమేష్, దుమ్ము గూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు, భైరెడ్డి సీతారామారావు, కనుబుద్ధి దేవా, సాంబశివరావు, సోడి చంటిబాబు, తెల్లం నరేష్, పాల్గొన్నారు.

# వరద బాధితులను పట్టించుకోని పువ్వాడ వైఖరి నశించాలి

## -సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ చర్ల మండల కమిటీ

చర్ల ప్రభాతవార్త:

చర్ల మండలంలోని ముంపు ప్రాంతాల పర్యటన పేరుతో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కేవలం ఒక్క జిపి పల్లి గ్రామంలో మాత్రమే పర్యటించి మిగిలిన ముంపు ప్రాంత గ్రామాలలో పర్యటించకుండా వరద బాధితుల గోస చూడకుండా బాగోగులు తెలుసుకోకుండా వెనుదిరిగి వెల్లిపోయిన సందర్భంగా సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండా చరణ్ మాట్లాడుతూ.. ముంపు ప్రాంత గ్రామాల పర్యటన పేరుతో చర్ల వచ్చిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కేవలం ఒకే ఒక్క గ్రామంలో పర్యటించాడని, మిగిలిన ముంపు ప్రాంతాల గ్రామాలలో పర్యటించకుండా వదిలి వెళ్లిపోయాడని అన్నారు. పర్యటించిన ఆ ఒక్క గ్రామ బాధితులకు కూడా ఎటువంటి సహాకారం అందించకుండా, ఎటువంటి హామీ ఇవ్వకుండా క్షణాల్లో వెను తిరిగి వెళ్లిపోయాడని అన్నారు.



ఇది ఎంతమేరకు సబబు కాదని, దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండా చరణ్ అన్నారు. మంత్రి వస్తున్నాడని ప్రతి ముంపు గ్రామాన్ని పరిశీలిస్తాడని ప్రతి ఒక్క వరద బాధితుడిని పరామర్శిస్తాడని అధికార యంత్రాంగం, అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మండలంలో జోరుగా ప్రచారం సాగించారని, దాని కారణంగా వందల సంఖ్యలో ప్రజలు గంటల తరబడి మంత్రి రాక కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తూ తమ సాధక బాధకాలు చెప్పుకుందామని కోటి ఆశలతోటి వినతిపత్రాలు రాసకొని రోడ్లపై పడిగాపులు గాసారు. తారా చూస్తేమంత్రి కేవలం జిపి పల్లి అనే ఒక గ్రామంలో పర్యటించి క్షణాల్లో వెనుతిరిగి వెళ్లిపోవడంతో ప్రజలు నిరాశ చెందరాని అన్నారు. బాధ్యత గల మంత్రి పదవిలో ఉన్న అజయ్‌కుమార్‌కి ఇది న్యాయమేనా అని ప్రశ్నించారు. మంత్రి రాక కోసం కళ్ళు కాయలు కట్టేలా ఎదురు చూసిన వరద బాధిత ప్రజలకు మంత్రి ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. తూతూ మంత్రపు పర్యటనలతో ప్రజలకు ఒరిగేది ఏమి ఉండదని అన్నారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పర్యటనతో చర్లకు ఒరిగింది ఏమి ఉందని సూటిగా ప్రశ్నించారు. అసలు ఎందుకు ఈ పర్యటన చేశారో చర్ల మండల ప్రజలకు ముంపు ప్రాంత ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ మండల మండల నాయకులు కనితి భాను ప్రకాష్, బోడ సందీప్, గ్రామస్తులు రాకేష్, విశ్వరావు, గణేష్, శ్యామల మణికుమారి, లక్ష్మీ నారాయణ, రంగ తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ దమన కాండకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

కోదాడ రూరల్, జూలై 29 (ప్రభాతవార్త)

గత మూడు నెలలుగా మణిపూర్‌లో జరుగుతున్న దాడులు, హింస, దమన కాండకు రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వం, కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోట గోపిలు అన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని శనివారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో రంగా థియేటర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో మూడు నెలలుగా మైతే, కుకీల మధ్య జరుగుతున్న అల్లర్లను నిరోధించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ఆదివాసీ, గిరిజనులు మైదాన ప్రాంత ప్రజల మధ్య జరిగిన చిన్నపాటి ఘర్షణలను మతాల మధ్య ఘర్షణలుగా సృష్టించి మణిపూర్‌ను అతలాకుతలం చేసిందన్నారు. మణిపూర్ కొండ ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను, అడవులను కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేయడం కోసమే ఈ అల్లర్లను ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. కేంద్రం నుండి సైన్యాన్ని పంపి అల్లర్లను అదుపు చేయాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం మూలంగానే ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయన్నారు. నాగరిక సమాజంలో మహిళలను వివస్త్రలను చేసి



ఊరేగించడం దుర్మార్గమన్నారు. మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించిన దుండ గులను కఠినంగా శిక్షించాలన్నారు. వె ంటనే మణిపూర్ రాష్ట్ర ముఖ్య మంత్రి అల్లర్లకు భాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలన్నారు. మణిపూర్‌లో ప్రజలకు రక్షణ కల్పించి శాంతిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, ముత్యాలు, రాధాకృష్ణ, జంగపల్లి సాయికుమార్, దాసరి శ్రీనివాస్, సంపత్, వెంకన్న, రెహమాన్, జిల్లేపల్లి సాగర్, నారదాసు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో ఆర్‌టిసికి 1.2 శాతం నిధులు కేటాయించాలి

కోదాడ రూరల్, జూలై 29 (ప్రభాతవార్త)

స్థానిక సిపిఐ కార్యాలయంలో శనివారం ఎఐటియుసి, సిపిఐల ఆధ్వర్యంలో ఆర్‌టిసి పరిరక్షణ కొరకు అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వ హించారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లా డుతూ రాష్ట్ర బడ్జెట్‌లో జనాభా దామాషా ప్రకారం ఆర్‌టిసికి 1.2 శాతం నిధులు కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం పూర్వమే ఆర్‌టిసి రవాణా రంగం ఉండేదని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రజా రవాణా వ్యవస్థగా మార్చి నేటికీ సజీవంగా ఉన్నటువంటి ఏకైక సంస్థ




ఆర్‌టిసి అని, దానిని నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నాడన్నారు. 2017 నుండి 2021 వరకు వేతన సవరణ జరపకుండా వారికి రావాల్సినటువంటి సీపీఎఫ్ బకాయిలను చెల్లించి కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని, పనిగంటల భారం మోపి కార్మికుల శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఉద్య మించాలని ఆయన పిలుపునిచ్చారు. తక్షణమే వారి సమస్యలను పరిష్కరించి 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని, అన్ని రూట్లలో పల్లె వెలుగు బస్సులను నడిపి ప్రజలను, కార్మికులను ఆదుకోవాల్సిన భాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు వంగవీటి రామారావు, ఒరుగంటి

# మండలంలో ఘనంగా మొహర్రం వేడుకలు

నడిగూడెం, జూలై 29 (ప్రభాతవార్త)

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో శనివారం మొహర్రం పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పీర్ల కొట్టం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుల మతాలకతీతంగా వేడుకలు ఆనందోత్సాహాలతో చేపట్టారు. ఆనవాయితీ ప్రకారం రాజా వారి కోటను దారి ఇమామ్ కలియ తిరిగి ప్రార్థనలు చేపట్టారు. అనంతరం గ్రామ వీధుల గుండా పీర్లను ఊరేగించారు. నాలుగైదు రోజులుగా మొహ ర్రం వేడుకలు జరుగు తున్నాయి. దానగుణం, అణకువ, సహనశీలతలను తెలియజేస్తూ వేడు కలు జరిగాయి. ప్రవక్త మనువడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన త్యాగానికి గుర్తుగా మొహర్రం పండుగను జరుపుకున్నారు. మంచితనానికి, త్యాగానికి ఈ పండుగ ప్రతీక. సిరిపురం, వల్లాపురం, కాగిత రామచంద్రా



పురం, చెన్నకేశవాపురం, తెల్లబెల్లి తదితర గ్రామాల్లో మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి. పీర్ల ఊరేగింపు సందర్భంగా బెల్లం, కొబ్బరి కుడకలు, కానుకలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీలు ఖలీల్ అహ్మద్, జలీల్ అహ్మద్, గులాం, రఫీ, జాన్‌షరీఫ్, ఆసిఫ్, నజీర్, మోసిన్, జలాల్, నరేష్, అనిల్, మహేష్, లింగయ్య, వీరబాబు, ప్రవీణ్, ధనయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా ఉద్యమిస్తా

మునగాల, జూలై 29 (ప్రభాతవార్త)

మండలంలోని ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా ఉద్యమిస్తానని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. విజయరాఘవపురం గ్రామంలో బేడ బుడిగ జంగాలు గత 40



సంవత్సరాలుగా జీవనం ఉంటు న్నా రాష్ట్ర ప్రభుత్వం వారిని ఏ రకంగానూ ఆదుకోవడం లేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వారిని ఆదుకోవాలన్నారు. శనివారం 11వ రోజు మన ఊరుకు మన గడపకు మన అంజన్న కార్యక్రమంలో భాగంగా మండలంలోని విజయరాఘవపురం, కలకోవ, మాధవరం, నేలమర్రి, వెంకట్రాంపురం, తాడ్వాయి గ్రామాల్లో పర్యటించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్‌నాయుడు, తోట కమలాకర్, వెంకటేష్‌బాబు, నవీన్, కతిమాల వెంకన్న, మాలావత్ బాలు, బండి గోపి, జగ్గా, బాణావత్, రాజా, సాయి, సంతోష్, గోపి, చిన్న బుజ్జి, స్రవంతి, బాలి లక్ష్మి, సునీత, రమణి, నవీన్, అభినవ్, పవన్, నందు, చంటి తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఆడిన పారిశుద్ధ్య కార్మికులు

నడిగూడెం, జూలై 29 (ప్రభాతవార్త)



సమస్యలు పరిష్కరించాలని పారిశుద్య కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 24వ రోజుకు చేరింది. శనివారం పారిశుద్య కార్మికులు బతుకమ్మ ఆడారు. రంగు రంగుల పూలను బతుకమ్మగా పేర్చి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ పాటలు పాడారు. మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. వారి న్యాయమైన కోరికలను తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ వర్కర్స్ మండల శాఖ అధ్యక్షుడు చిమట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

కోదాడ రూరల్, జూలై 29 (ప్రభాతవార్త)

సమాజంలోని యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని డిఎస్పీ ప్రకాష్‌యాదవ్ అన్నారు. శనివారం పట్టణానికి చెందిన వాసవి యూత్ క్లబ్ సభ్యులు డిఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ యువత వ్యసనాలకు దరంగా ఉంటూ తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తెచ్చేలా వ్యవహరించాలన్నారు. సమాజంలోని రుగ్మతలను, మూఢనమ్మకాలను పారదోలేందుకు కృషి చేయాలన్నారు. సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

అనంతగిరి, జూలై 29 (ప్రభాతవార్త)



తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయితీ కార్మికులు గత 24 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు శనివారం కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల మానిటరింగ్ పార్లమెంట్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ కార్మికులను రెగ్యులర్ చేయడంతో పాటు మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి జీవో 60 ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాలన్నారు. అర్హులైన కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, హెల్త్ కార్డులు మంజూరు చేయడంతో పాటు రూ. 10 లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల సతీష్, మండల దళిత మోర్చా నాయకులు కలకొండ ప్రకాష్, మండల జిపి వర్కర్స్ అధ్యక్షుడు ఇరుగు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తమలపాకుల విజయ్, కార్యదర్శి మట్టిపల్లి వీరబాబు, కార్మికులు ఉపేందర్, దాసరి నాగయ్య, మంగమ్మ, రోశమ్మ, వెంకటమ్మ, శ్రీను, నర్సయ్య, ప్రసాద్, లింగయ్య, ఉష, రాంబాబు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మిక జెఎసిని ప్రభుత్వం చర్చలకు పిలవాలి

కోదాడ టౌన్, జూలై 29 (ప్రభాతవార్త)



గత 24 రోజులుగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికుల జెఎసితో ప్రభుత్వం చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ కారి ్మకులకు సంఘీభావంగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో శనివారం ఎంపిడివో కార్యాలయం వద్ద జరుగుతున్న రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయితీ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని 24 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. దళిత, గిరిజన, బలహీన వర్గాలైన గ్రామపంచాయితీ కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు తగదన్నారు. అధికారం మీద ఉన్న శ్రద్ధ రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి లేదన్నారు. కార్మిక జెఎసితో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలని లేని యెడల ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమపంగు రాధాకృష్ణ, మిట్టగణపుల ముత్యాలు, ముత్యయ్య, కార్మికులు సైదా, ఉష, సైదమ్మ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




## వరదల వల్ల ప్రాణనష్టం, పంటనష్టం, ఆస్తినష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలి

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 29 - ప్రభాతవార్త:*



వరదల వల్ల ప్రాణనష్టం, పంటనష్టం, ఆస్తి నష్టపోయిన వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్ అన్నారు. బంగాళాఖాతంలో వాయుగుండం తుఫాన్ ఎడతెరిపి లేకుండా నాలుగు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతం ప్రజలు అత్యధికంగా నష్టపోయారని, ప్రభుత్వం ఆదుకొని ఆదరించాలని అన్నారు. భారీ తుఫాన్ తాకిడీకి ఇల్లు వాకిళ్లు కొట్టుకుపోయి పంట ఆస్తి నష్టపోయిన పేదలకు తక్షణమే సహాయం అందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న వారందరూ పూట కూలితో కుటుంబం గడిపే అత్యధిక పేదలు వారికి రోజువారీగా 500 చొప్పున ప్రభుత్వం మస్టరు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రజిని, అంబేద్కర్, రాంమూర్తి పాల్గొన్నారు.

## రోడ్లు, వంతెనల పునరుద్ధరణకు నిధులు విడుదల చేయండి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 29 - ప్రభాతవార్త:*



భారీ వర్షాలకు ధ్వంసమైన గ్రామీన రహదారులు, వంతెనలు, కల్వర్టులు పునరుద్ధరణకు తక్షణమే నిధులు విడుదల చేసి రవాణా వ్యవస్థను పునరుద్ధరి ంచాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెనుబల్లి గ్రామ సరిహద్దులో ఉనన వంతెనను శనివారం సీపీఐ నేతలతోకలిసి ఆమె సందర్శించారు. పాతకొత్తగూడెం ఎస్సీ కాలనీ వాసుల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సాబీర్‌పాషా మాట్లాడుతూ... పది రోజులపాటు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని అనేక చోట్ల రహదారులు, వంతెనలు, కల్వర్టులు దెబ్బతినడంతో రాకపోకలు స్తంభించి ప్రరజా జీవనం అస్తవ్యస్తంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి మురళి, రెడినడ శ్రీను, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిలారు ప్రసాద్, కొమ్ము వెంకన్న, భాగ్య, రామారావు, ముఖేష్, పోలవరపు శరత్, భద్రయ్య, మీసాల వెంకన్న, దొప్ప రామారావు, నాగరాజులు పాల్గొన్నారు.

## రాచన్నగూడెంలో వైద్యశిబిరం

*ములకలపల్లి, జూలై 29 ప్రభాతవార్త :*



మంగపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రాచన్నగూడెం గ్రామంలో ఉచిత ఆరోగ్యవైద్యశిబిరం శనివారం జరిగింది. వైద్యులు సాయికల్యాణ్ ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో 150 మందిని పరీక్షలు చేయగా 10 మంది జ్వరపీడితులు ఉన్నట్లు గుర్తించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు సాయికల్యాణ్ మాట్లాడుతూ ప్రజలు వ్యాధులు రాకుండా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, మురుగునీరు నిల్వలేకుండా చూసుకోవాలన్నారు. సీహెచ్‌వో భద్రమ్మ, సూపర్‌వైజర్లు శ్రీకృష్ణ, ధనలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ లావణ్య, హెల్త్ అసిస్టెంట్ హనుమంతరావు, ల్యాబ్ టెక్నీషియన్లు సురేష్, ఏఎన్‌ఎం గీత, ఆశాలు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలను స్మరించుకునే ముస్లింల పర్వదినమే మొహరం: కొత్వాల

*పాల్వంచ, జూలై 29 - ప్రభాతవార్త:*



ముస్లీం సోదరులు మహాత్ములు, ధర్మ నిర్దేశకులైన అమరుల త్యాగాలను స్మరించుకుంటున్న పర్వదినమే మొహరం అని డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మొహరం సందర్భంగా శనివారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని వడ్డుగూడెం, గాంధీనగర్‌లో జరిగిన పీరీల ఊరేగింపులో కొత్వాల పాల్గొన్నారు. ముస్లీం సోదరులకు మొహరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మగుడి డైరెక్టర్ ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, మస్తాన్ ఖురేషి, ఖాసీం, కందుకూరి రాము, సందు ప్రభాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## తీర్మాన్ మల్లన్నకు ఘన స్వాగతం

*పాల్వంచ, జూలై 29 - ప్రభాతవార్త:*



క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న భద్రాచలం ముంపు గ్రామాలను పరిశీలించి తిరుగు ప్రయాణంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణను పాల్వంచలోని వారి స్వగృహంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ ఆయను సన్మానించారు. శాలువ కప్పి సత్కరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ క్రమంగా బలం పుంజుకుంటుందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, అందుకోసం ప్రతీ ఒక్కరూ కష్టపడాలని, కేసీఆర్ ప్రభుత్వానికి సమాధానం చెప్పేది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. నూకల రంగారావు, చారి, చంద్రగిరి సత్యనారాయణ, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

*పాల్వంచ క్రైం, జూలై 29 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో ఎండీ సిరాజ్‌బాష అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై కార్తీక్ తెలిపారు.

## మూడేళ్లైనా రోడ్డు నిర్మాణం జరగకపాయే

**- మోకాళ్ల లోతు నీళ్లలో బీఎస్పీ నిరసన**

**- రోడ్డు నిర్మాణం జరగకపోతే ప్రజా ఉద్యమం తప్పదు**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*సుజాతనగర్, జూలై 29 - ప్రభాతవార్త:*



మంలంలోని సర్వారం గ్రామ పరిధిలో కంకర మిల్లు నుంచి కోయగూడెం వెళ్లే రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద పనులు ప్రారంభించి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. శనివారం పార్టీ శ్రేణులతో కలిసి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద మోకాళ్లలోతు ఉన్న నీటిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సర్వారం కంకర మిల్లు నుంచి కోయగూడెం, బేతంపూడి, జామ్లాతండా, ఒడ్డుగూడెం వెళ్లే ప్రధాన రహదారి గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీరు వచ్చిందని, దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని అన్నారు. వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, మాలోత్ కిషన్, మాలోత్ మేఘనాథ్, ఆలియా, బానోత్ చాంప్లా, గుగులోత్ రాహుల్ పాల్గొన్నారు.

## ఆగిఉన్న లారీని ఢీ కొని వ్యక్తి మృతి

*పాల్వంచ క్రైం, జూలై 29 - ప్రభాతవార్త:*

పాల్వంచ మండలం కేశవాపురం గ్రామంలో రహదారి పక్కన ఆగిఉన్న లారీని వెనుకనుంచి వచ్చిన వ్యక్తి ఢీకొని మృతి చెందిన సంఘటన శనివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. ఆగిఉన్న లారీ టీఎస్ 28 టీఏ 8118ని వెనుక నుంచి వేగంగా ఏపీ 39 ఎస్‌వై 6135 నడుపుతున్న వ్యక్తి ఢీ కొన్నాడు. తూర్పు గోదావరి జిల్లా దుప్పలవాడ గ్రామానికి చెందిన చల్లని జగదీష్ (24) అనే వ్యక్తిగా గుర్తించినట్లు రూరల్ ఎస్సై కార్తీక్ తెలిపారు.

## భట్టివిక్రమార్కకు స్వాగతం పలికిన సీతారాములు

*సుజాతనగర్, జూలై 29 - ప్రభాతవార్త:*



సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా సుజాతనగర్‌లో టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో విస్తారంగా కురిసిన వర్షాలకు గోదావరి నదికి భారీ వరద నీరు చేరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో భద్రాచలంలో వరద నీటి వల్ల జలమయమైన గ్రామాలను సందర్శించేందుకు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క భద్రాచలం పర్యటనకు వచ్చారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి రాజశేఖర్ ఆధ్వర్యంలో భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం పలికి శాలువతో సన్మానించారు.

## జాతీయ మాలమహానాడు నియోజకవర్గాల స్థాయి విస్తృత సమావేశం

**- జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్**

*కొత్తగూడెం, జూలై 29 - ప్రభాతవార్త:*



జాతీయ మాలమహానాడు కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల విస్తృత స్థాయి సమావేశాన్ని జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు పూల రవీందర్ ఆధ్వర్యంలో స్థానిక టీఎస్ యూటీఎఫ్ కార్యాలయం కాన్ఫరెన్స్‌లో నిర్వహించారు. జాతీయ మాల మహానాడు అద్దంకి దయాకర్, పిల్లి సుధాకర్‌ల నాయకత్వంలో నియోజకవర్గ అధ్యక్షుగు గుడివాడ రాము ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మణిపూర్ రాష్ట్రంలో అత్యాచారానికి హత్యకు గురైనటువంటి మహిళలకు ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. దళితులకు కూడా పోడు భూమి పట్టాలు ఇవ్వాలని, దళిత బందులో సమాన వాటా ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాలలకు సమన్యాయం అందించే రాజకీయ పార్టీలకు భవిష్యత్తులో తమ మద్దతు ఉంటుందని, విస్మరించే రాజకీయ పార్టీలను బొందపెడతామని హెచ్చరించారు. అనంతరం జిల్లాలోని నియోజకవర్గం, మండల కమిటీలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, బడికల పుష్పలత,చ గంధం కల్పన, కుంచె లావణ్య, స్వర్ణలత, విజయలక్ష్మీ, సల్లం శంకర్, పగిడిపల్లి శ్రీకాంత్, నాగెల్లి కిరణ్‌కుమార్, దాసరి అశోక్, వాకపల్లి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అడవుల్లో పులుల పునరాగమనం కోసం పరితపించాలి

**- జిల్లా అటవీ అధికారి కిష్టాగౌడ్**

*లక్ష్మీదేవిపల్లి, జూలై 29 - ప్రభాతవార్త:*

భద్రాద్రి జిల్లా అడవుల్లో పులుల పునరాగమనం కోసం అందరూ పరితపించాలని డీఎఫ్‌వో కిష్టాగౌడ్ అటవీ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అంతర్జాతీయ పులుల దినోతనసవం సందర్భంగా కొత్తగూడెం అటవీ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రానున్న నాలుగైదు సంవత్స రాల్లో ఈ ప్రాంతం అడవులు పులులతో కళకళలాడతాయని, అందుకోసం అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అడవుల ఆక్రమణను అడ్డుకోవాలని, వన్యప్రాణుల వేటను సమర్థవంతంగా అరికట్టాలన్నారు. దట్టమైన



అటవీ ప్రాంతంలో గడ్డి మైదానాలు, నీటి కుంటలు ఏర్పాటు చేయాలన్నారు. వన్యప్రాణుల వేటగాళ్ల వివరాలు వేటాడే ప్రాంతాలపై గట్టి నిఘా పెట్టి నేరస్తులకు శిక్షపడేలా చూడాలన్నారు. పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి ఇప్పటికే పులుల రాక తెలంగాణ రాష్ట్రంలోకి ప్రారంభమైందని, వాటిని కంటికి రెప్పలా కాపాడాల్సి న బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. అనంతరం ఎఫ్‌డీవో అప్పయ్య మాట్లాడుతూ... 50 జాతుల అరుదైన మొకనకల పెంపకాన్ని చేపట్టినట్లు ఆయన చెప్పారు. తూర్పు కనుమల్లో పెరిగే అత్యంత అరుదైన వృక్ష జాతులను కొత్తగూడెంలోని సీఎస్ఆర్ సెంట్రల్ పార్కులో నాటినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వోలు సురేష్; ఉమ, ముక్తార్ అహ్మద్, ప్రసాదరావులు పాల్గొన్నారు.



## అత్యంత భక్తిశ్రద్ధలతో మొహరం పండుగ వేడుకలు

*జూలూరుపాడు, జూలై 29 - ప్రభాతవార్త:*



మొహరం నెల పదవ రోజున పురస్కరించుకొని ముస్లీం సోదరులు జూలూరుపాడులోని అషుర్‌ఖానా (పీర్ల చావిడి)లో మొహరం పండుగను జరుపుకున్నారు. ప్రత్యేక నైవేద్యం, మొక్కులు సమర్పించి పండుగ ప్రాముఖ్యతను చాటుకన్నారు. మొహరం నెలతో ముస్లీంల సంవత్స ర క్యాలెండర్ ప్రారంభం అవుతుంది. పండుగ ప్రాముఖ్యతను మత పెద్దలు వివరిసూనత మొహరం నెల ప్రారంభం నెలవంకను చూసిన రోజు ముస్లీం సోదరులు అత్యంత భక్తి శ్రద్దలతో అమరవీరుల ప్రతిమలను పూజిస్తారని అన్నారు. ఈ సందర్బంగా గ్రామాల్లో పీరీలను ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో సమీర్, గౌస్, తన్వీర్, యాకూబ్ పాషా, బాజీ, సోందుమియా, యూసఫ్, సమీర్, సల్మాన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా పీరీల పండుగ

*లక్ష్మీదేవిపల్లి, జూలై 29 - ప్రభాతవార్త:*



రాష్ట్ర వ్యాప్తంగా ముస్లీంలు, హిందువులు కలిసి నిర్వహించే పీరీల ఊరేగింపులో పాల్గొని రాష్ట్ర ప్రజలు అందరూ బాగుండాలనే మొక్కుకొని మాట్లాడారు. మహోన్నత త్యాగానికి ప్రతీక మొహరం అని అన్నారు. 14 శతాబ్దాల క్రితమే మానవహక్కుల కోసం జరిగిన పవిత్ర పోరాటం మానవాళికి గొప్ప సందేశాన్ని తెలుపుతుందని అన్నారు. ఎంపీటీసీ కొల్లు పద్మ దంపతులు పీరీలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

## నేడు జీఎస్ఆర్ ట్రస్టు సభ్యుల ఆత్మీయ సమ్మేళనం

*కొత్తగూడెం, జూలై 29 - ప్రభాతవార్త:*

డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు సభ్యుల ఆత్మీయ సమావేశాన్ని ఆదివారం కొత్తగూడెం క్లబ్‌లో ఏరానపరటు చేశారు. జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా చేసే కార్యక్రమాలపై దిశానిర్దేశం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో గడల శ్రీనివాసరావు పాల్గొని తదుపరి కార్యాచరణను ప్రకటించనున్నారు. ట్రస్టు సభ్యులు, జీఎస్ఆర్ యూత్ సభ్యులు, అభిమానులు పాల్గొనున్నారు. ఇప్పటికే కొత్తగూడెం పరిసర ప్రాంతంలో జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా విద్య, ఆరోగ్యం, ఉపాధి ఉజ్వల భవిష్యత్తు అనే నినాదంతో ప్రారంభించిన ఈ ట్రస్టు ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలను గడల చేతుల మీదుగా ట్రస్టు నిర్వహిస్తుంది.

## తెలంగాణలో కూడా మణిపూర్‌లాంటి కుట్రలకు తెరలేపిన బీజేపీ

*లక్ష్మీదేవిపల్లి, జూలై 29 - ప్రభాతవార్త:*



తెలంగాణలో లంబాడీలను గిరిజన జాబితా నుంచి తొలగించాలని మణిపూర్ తరహాలో పోరాటం చేస్తామని ఆదిలాబాద్ బీజేపీ పార్లమెంట్ సభ్యుడు సోయం బాబురావు ప్రకటించడాన్ని సేవలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్ తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలో సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు భట్టు హుస్సేన్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సేవాలాల్ సేన నాయకులు సోమవారం నాడు జరిగే సభను జయప్రదం చేయాలని కోరారు. సోయం బాబురావు వ్యాఖ్యలపై బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పందించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే సోయం బాబురావు వ్యాఖ్యలపై గిరిజన తెగల మధ్య ఘర్షణ జరిగితే అందుకు బీజేపీ పార్టీనే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ భద్రు నాయక్, లావుడ్యా వెంకటేష్, రాంబాబు, మంగీలాల్, మాలోత్ చిట్టి, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వంద మందికి బియ్యం, కూరగాయలు పంపిణీ

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 29 - ప్రభాతవార్త:*



వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వర్లు మరోసారి తన ఔనత్యాన్ని చాటుకున్నారు. వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వంద మందికి బియ్యం, కూరగాయలను శనివారం పంపిణీ చేశారు. మొన్నటి వరకు కురిసిన అకాల వర్షాలకు పనికి వెళేనఉల పేద వడ్డెర కుటుంబాలు దిక్కుతోచని పరిస్థితిలో నిస్స హాయ స్థితిలో ఉన్న విషయం తెలిసిన వెంటనే సంఘం ఆధ్వర్యంలో అక్కడికి చేరుకొని వారికి సరిపడ బియ్యం, నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయల చందర్‌రావు, తేపర్ల దుర్గారావు, బోదస్ కనకరాజు, వెంకటేష్, గోగులా ప్రేం, కుమారస్వామి, వెంకట రాములు, చెట్టి రాజు, రాములు, సత్యం, దండుగుల పుల్లారావు, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సీఐని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

*చుంచుపల్లి, జూలై 29 - ప్రభాతవార్త:*



మండలంలోని చుంచుపలిన పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన సీఐ గడ్డం ప్రవీణ్‌ను మర్యాద పూర్వకంగా బీఆర్ఎస్ నాయకులు కలిసి సన్మానించారు. పుష్పగుచ్చాలు అందించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్‌ఖాన్, బొమ్మిడి శ్రీకాంత్ యాదవ్, రాజేష్, రమేష్, కనుకుంట్ల రవి, కన్నీ తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహాల్లో మెరుగైన వసతులు కల్పించాలి

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 29 - ప్రభాతవార్త:*



ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో బాయ్స్, గర్ల్స్ హాస్టల్ వసతి గృహాలు, అత్యంత దారుణమైన పరిస్థితిలో ఉన్నాయని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని అఖిలభారత విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు జర్పుల ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అభివృద్ధి చేసిన దాఖలాలు ఏమీ లేదని, ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా విస్మరించి కార్పోరేట్ శక్తులను ప్రోత్స హిస్తుందని అన్నారు. బడ్జెట్‌లో కూడా కనీస నిధులు కూడా కేటాయించడం లేదని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. ప్రస్తుత వర్షాకాలంలో చెరువులు, కుంటలు తలపిస్తున్న శిధిలావస్థకు చేరిన పాఠశాలలను పట్టించుకోకుండా ఇలాంటి నిర్ణయాలు వ్యవహరిస్తున్న ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటాలు చేస్తామని అన్నారు.

## జిల్లాలో అధిక వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

*జూలూరుపాడు, జూలై 29 - ప్రభాతవార్త:*

గత కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షాల వల్ల భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, అసలే ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో అనావృష్టి వల్ల విత్తనాలు మొలవక బోర్లు, డ్రిప్, స్ప్రింకర్లు, వాటర్ ట్యాంకర్లు ఉపయోగించి సాగు కోసం రైతులు అప్పులుపాలు అయ్యారని, రైతులపై మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు ఈ అధిక వర్షాలు వచ్చి పడ్డాయని, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్ర నరేంద్రకుమార్ అన్నారు. మండలంలోని రైతు సంఘం ప్రతినిధి బృందం గుండెపుడి రామచంద్రాపురం, నల్లబండబోడు, కాకర్ల, మొద్దులగూడెం తదితర గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. రైతులకు ఎకరానికి రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండెపిన్ని వెంకటేశ్వర్లు, చింతా స్వరాజ్యరావు, వెంకటేశ్వర్లు, చాంద్‌పాషా, బోగిని వెంకటేశ్వర్లు, తూము కోటయ్య, బానోత్ రాములు, హలావత్ భద్రు, కొండా వీరయ్య, గాదె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# వరద బాధితులను పరామర్శించిన రేగా



**-ప్రభుత్వం వరదబాధితులను ఆదుకుంటుందని భరోసా**

**అశ్వాపురం, జులై 29, ప్రభాతవార్త.**
మండలపరిధిలో గోదావరి వరద ముంపుకు గురై పునరావాసకేంద్రాలలో తలదాచుకుంటున్న బాధితులను శనివారం ప్రభుత్వవిప్, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు పరామర్శించారు. అశ్వాపురంలోని ఓం శక్తి ఆలయ ఫంక్షన్‌హాల్‌లో ముంపు బాధితులకు ఏర్పాటు చేసిన పునరావాసకేంద్రాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడారు. బాధితులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. బాధుతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని, వైద్యశిబిరం అన్నివేళలా అందుబాటులో వుండాలని, శానిటేషన్ చేపట్టాలని, విద్యుత్తు, తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముంపుబాధితులను ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని భరోసా కల్పించారు. అనంతరం మొండికుంట కేవీఆర్ ఫంక్షన్ హాల్‌లో బాధితులకు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. బాధితులతో మాట్లాడుతూ వరదలు పూర్తిగా తగ్గేంత వరకు పునరావాస కేంద్రాలలోనే వుండాలని, సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సూది రెడ్డి సులక్షణ, వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, అశ్వాపురం చింతిర్యాల కాలనీ మొండికుంట నెల్లిపాకబంజర రామచంద్రాపురం సర్పంచులు స్థానిక ప్రజాప్రతినిధులు తహశీల్దార్ ఎం.ఎ రాజు, ఎంపీడీఓ వరప్రసాద్, ఎంపీఓ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ౩౦౦ మంది విద్యార్థులకు కంటి పరీక్షలు

**పినపాక, జులై 29, ప్రభాతవార్త.**
భద్రాచలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రాజ్‌కుమార్ ఆదేశాలమేరకు మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో శనివారం మండలపరిధిలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మరియు మిని గురుకులం పాఠశాలలో విద్యార్ధినిలకు కంటిపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్ర వైద్యనిపుణులు జి సంజీవరావు మాట్లాడుతూ శిబిరంలో 300మంది విద్యార్ధినిలకు కంటిపరీక్షలు నిర్వహించామని వారికి కండ్ల కలకలు వచ్చినట్లు నిర్ధారించి చుక్కలమందు పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్ధులు విద్యార్ధులు చదువులో రాణించాలన్నా, పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించాలన్నా కంటిచూపు ప్రధానమని తెలిపారు. శిబిరంలో పినపాక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి దుర్గాభవాని, వైద్యసిబ్బంది సుగుణ, వీరస్వామి, పాఠశాల సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముంపుగ్రామాలలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే పాయం

**పినపాక, జులై 29, ప్రభాతవార్త**



మండలంలో గోదావరి వరదల ముంపుకు గురైన గ్రామాలలో శనివారం పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన సింగిరెడ్డిపల్లి, చింతలబయ్యారం, వెంకట్రావుపేట, జగ్గారం గ్రామాలలో పర్యటించారు. వరదల కారణంగా మద్దులగూడెం నుండి సింగిరెడ్డిపల్లికి వెళ్ళే రహదారిపై కోతకు గురైన వంతెనను పరిశీలించారు. ముంపుగ్రామాల ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదావరి ప్రవాహాన్ని పరిశీలించారు. గోదావరి క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అధికారులకు సహకరించాలని, పునరావాసకేంద్రాలకు తరలి వెళ్ళాలని సూచించారు. వరదలవల్ల పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడుముల రవీందర్‌రెడ్డి, పేరం వెంకటేశ్వరరావు, కల్లూరి లింగయ్య, శ్రీను, రాములు, అర్జున్ పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.



## నాగారం చెక్‌డ్యాం కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

**- డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు**

**పాల్వంచ, జూలై 29 - ప్రభాతవార్త:**
ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వచ్చిన వరదల్లో నాగారం చెక్‌డ్యాం కొట్టుకుపోయిందని, నాసిరకంగా నిర్మించిన చెక్‌డ్యాం కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సంబంధిత అధికారులను కోరారు. చెక్‌డ్యాం స్థితిగతులను బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు పరిశీలించిన అనంతరం మండల పరిధిలోని జగన్నాతపురంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సుమారు రూ.12.50 కోట్ల వ్యయంతో మంజూరు చేయించారన్నారు. కాంట్రాక్టు చేజిక్కించుకున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా, నాసిరకంగా నిర్మించడం వల్లనే వరదల్లో కొట్టుకుపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిపతి రామలింగం, ఎంపీపీ మడివి సరస్వతి, పెద్దమ్మగుడి డైరెక్టర్లు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, గందం వెంగళరావు, కాంటారపు లక్ష్మినారాయణ, మల్లెల శ్రీరాంమూర్తి, నాగారం సర్పంచ్ బానోత్ రాజా, రంగాపురం సర్పంచ్ మాలోత్ హరి, నాగారం కాలనీ సర్పంచ్ వెంకటరమణ, భూక్యా విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పర్యటన



**-పునరావాస కేంద్రాలలో వైద్యులు అందుబాటులో వుండాలి**

**పినపాక, జులై 29, ప్రభాతవార్త**
మండలపరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శిరీష ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా రికార్డులను పరిశీలించి సిబ్బంది హాజరు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదావరి ముంపు బాధితులకు జివిఆర్ ఫంక్షన్‌హాల్, పోతిరెడ్డిపల్లి, చేగర్భల ప్రభుత్వ పాఠశాలల్లో, జానంపేట రైతు వేదికలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను సందర్శించారు. కేంద్రాలలో సేవలు అందిస్తున్న వైద్యసిబ్బంది పనితీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు.

వైద్యులు నిరంతరం అప్రమత్తంగా వుండాలని ఆదేశించారు. కేంద్రాలలో అన్నిరకాల మందులు అందుబాటులో వున్నాయని పాము, తేలుకాటు మందులు కూడా అందుబాటులో వున్నట్లు వైద్యసిబ్బంది తెలిపారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులపట్ల వైద్యశిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు, ఆరోగ్యకేంద్రాలలో అన్నిరకాల మందులు అందుబాటులో వున్నందున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు వైద్యులు శివకుమార్, పినపాక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి దుర్గాభవాని, శృతి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను ముమ్మరంగా నిర్వహించాలి




**- జెడ్పీ సీఈవో విద్యాలత**

**చుంచుపల్లి, జూలై 29 - ప్రభాతవార్త:**
ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టినందున పంచాయతీల్లో పారిశుధ్య పనులను ముమ్మరంగా నిర్వహించాలని జెడ్పీ సీఈవో మెరుగు విద్యాలత అన్నారు. శనివారం ఎంపీడీవో మంగమ్మతో కలిసి మండలంలోని పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. శానిటేషన్ పనులను పర్యవేక్షించి సూచనలు చేశారు. పెనుబల్లి పంచాయతీలోని గోధుమవాగు బ్రిడ్జిని సందర్శించి వాగు పూర్తిగా తగ్గేంత వరకు గ్రామస్తులు ఎవరు కూడా వంతెన మీద నుంచి ప్రయాణం చేయకూడదని, అత్యవసరం అనుకుంటే తప్ప ఎవరినీ కూడా అనుమతించకూడదని, అదే విధంగా సంబంధించిన బారికేడ్లను దగ్గరుండి ఏర్పాటు చేయించారు. అనంతరం రామాంజనేయకాలనీ, నందాతండా, చుంచుపల్లి తండా, విద్యానగర్ పంచాయతీలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు ఇందిరా, రవి, వసంతకుమారి, సత్యనారాయణ, కార్తీక్, బొంతు బాబురావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో పర్యటించిన సీఐ వినయ్

**పాల్వంచ, జూలై 29 - ప్రభాతవార్త:**



పాల్వంచసీఐ వినయ్ ఆదివాసీ గ్రామాలైన బంగారుజాల, గుడిపాడు గ్రామాల్లో పర్యటించారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న గ్రామ రోడ్లు, గుడిపాడు లింగన్న చెరువు అలుగు ప్రదేశాలు తక్షణమే మరమ్మతులు చేయాలని పాల్వంచ కమిషనర్ స్వామిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ మురళి, ఏఈ రాజేష్, ఇరిగేషన్ ఆఫీసర్, సిబ్బంది పాల్గొన్నారు.

# మున్నేరు బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం





**జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్**

**వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ**

**ఖమ్మం, జూలై 29, ప్రభాతవార్త ః**

మున్నేరు ముంపు బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ నగరంలోని బొక్కలగడ్డ ప్రాంతంలో పర్యటించి ఇంటింటికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాధితులకు ధైర్యం చెపుతూ, ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. అధికారులు నష్టం అంచనాలను తయారు చేయాలన్నారు. పారిశుద్ధ్యం పకడ్బందీగా చేపట్టాలని, అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్‌కు చర్యలు తీసుకోవాలని అన్నారు. క్లోరిన్ మాత్రలు ఇంటింటికి పంపిణీ చేయాలని తాగునీటిలో క్లోరిన్ మాత్రలు వాడాలన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు తేమలో ఆన్ చేయవద్దని, విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ, , మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దోరేపల్లి శ్వేత, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఆర్డీవో స్వర్ణలత, మున్సిపల్ ఉప కమీషనర్ మల్లీశ్వరి, ఖమ్మం అర్బన్ తహాశీల్దార్ శైలజ, అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ అకాడమీ మెగా సక్సెస్ మీట్






**భక్త రామదాసు కళాక్షేత్రంలో అట్టహాసంగా వేడుకలు**

**మెడికల్ సీట్లు భారీగా కేటాయింపు పట్ల హర్షం**

**ఖమ్మం విద్యావిభాగం, జూలై 29, ప్రభాతవార్త ః**

ఖమ్మంలోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ వరుస విజయాలతో దూసుకుపోతుంది. తెలంగాణలోని అత్యధిక నీట్ సీట్లను కైవసం చేసుకున్న నేపథ్యంలో మెగా సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. శనివారం ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఈ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు రాయల సతీష్‌బాబు, ఈగ భరణికుమార్‌లు నేతృత్వంలో కొనసాగుతున్న డీఎంఏ అనేక విజయాలకు కేంద్ర బిందువుగా మారింది. నీట్ పరీక్షల్లో అత్యధిక సీట్లు డాక్టర్స్ మెడికల్ అకాడమీ కైవసం చేసుకున్న నేపథ్యంలో వరుసగా 3వ సారి సక్సెస్ మీట్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు. భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన వేడుకలను నగర మేయర్ పూనుకొల్లు నీజర, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్‌జేసీ కృష్ణ తదితరులు హాజరై ప్రసంగించారు. ఖమ్మం జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చే విధంగా డాక్టర్స్ మెడికల్ అకాడమీ యాజమాన్యం కృషి అభినందనీయమని అన్నారు. ఇటువంటి విజయాలు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, సీహెచ్ శేషగిరిరావు, గోపీనాథ్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రంలో ఉన్న కుటుంబాలకు రూ.15వేలు ఇవ్వాలి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

వర్షాలు, వరదలు వల్ల పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం కుటుంబానికి రూ.15వేలు చొప్పున అందించాలని సీపీయం పార్టీ భద్రాచలం నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం సీపీయం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలలో ఉన్న పునరావాస కేంద్రాన్ని శనివారం సీపీయం బృందం పరిశీలించి బాధితులను పరామర్శించింది. ఈ సందర్భంగా కారం పుల్లయ్య మాట్లాడుతూ .. ప్రతి సంవత్సరం గోదావరి వరదల వల్ల ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలకు ఎత్తైన ప్రదేశంలో ఇంటి స్థలాలు ఇచ్చి ఇండ్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు అంటు వ్యాధులు ప్రబలకుండా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, మడి రాజేష్, తాటిపూడి రామస్వామి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని



**-వరద బాధితులకు గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు మంజూరుకు హామీ**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

మాజీ ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ బాలసాని లక్ష్మీనారాయణ దుమ్ముగూడెం మండలంలో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా మంగువాయిబాడువా, గౌరారం గ్రామంలోని పునరావాస కేంద్రంలో వరద బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారికి అందుతున్న సౌకర్యాలు, భోజన సదుపాయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలతో ఆయన మాట్లాడుతూ .. వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని, ముంపు లేని ప్రాంతాల్లో ఇంటి స్థలాలను మంజూరు చేయించి గృహలక్ష్మి పథకం ద్వారా గృహాలు మంజూరు చేపిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. దుమ్ముగూడెంలోని వరదల పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మానె రామకృష్ణ, బోదెబోయిన బుచ్చయ్య, ఎంపీపీ రేసులక్ష్మి, కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, భద్రాచలం వెంకటాపురం మండలాల అధ్యక్షులు అరికెల్లా తిరుపతిరావు, గంపా రాంబాబు, దామెర్ల శ్రీనివాసరావు, మోతుకూరి శ్రీకాంత్, రబ్బాని, కొత్తూరు సీతారామారావు, జుంజురి జైసింహా, కెల్లా శేఖర్, పాల్గొన్నారు.






## పునరావాస కేంద్రాల్లో బాధితులకు మెరుగైన వసతులు

**జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, ఎమ్మెల్యే కందాళ బాధితులను పరామర్శ**

**ఖమ్మం , జూలై 29, ప్రభాతవార్త ః**

ముంపు బాధితులకు పునరావాస కేంద్రాల్లో భోజన, వసతితో పాటు అన్ని మౌళిక వసతుల కల్పన చేయాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డితో కలిసి ముంపు బాధితులకు రామ్‌లీల ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని తనిఖీ చేశారు. పునరావాస కేంద్రంలో అందుతున్న సేవల గురించి బాధితులను అడిగి తెలుసుకున్నారు. భోజనం, సురక్షిత త్రాగునీరు అందించాలన్నారు. కేంద్రం లోపల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. టాయిలెట్లు శుభ్రంగా, రన్నింగ్ వాటర్ ఉండేట్లు చూడాలన్నారు. బాధితులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా కాల్వఒడ్డు వద్ద మున్నేరు వంతెన పై నుండి మున్నేరు ఉధృతిని పరిశీలించారు. గురువారం సాయంత్రం 5గంటలకు రికార్డు స్థాయికి 30.70ఫీట్లకు చేరిన మున్నేరు నెమ్మదిగా శాంతిస్తూ శనివారం సాయంత్రం 6గంటలకు 12.80ఫీట్లకు చేరుకుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, జడ్పీ సీఈవో వీవీ అప్పారావు, జిల్ల ఉపాది కల్పనాధికారి, శ్రీరామ్, ఏసీపీ బస్వారెడ్డి, ఖమ్మం రూరల్ ఎంపీపీ బెల్లం ఉమ, తహాశీల్దార్ సుమ, ఎంపీడీవో అశోక్, జడ్పీటీసీ వరప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులపై పోస్ట్ కార్డు ఉద్యమం

**-జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయండి**

**-టీయుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా కమిటీ విజ్ఞప్తి**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వం జారీ చేసిన హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యే విధంగా చూడాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న సోమవారం ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టాలని టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరావు ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు వర్కింగ్ జర్నలిస్టులందరకీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, జర్నలిస్టులకు జారీ చేసిన హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో అమలు అయ్యే విధంగా చూడడంతోపాటు హెల్త్ కార్డులేని వారికి హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఖమ్మం జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో టీయుడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో ఈ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని జయప్రదం చేయాలని, యూనియన్ జిల్లా, నియోజకవర్గ, మండల బాధ్యులు, ముఖ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో సోమవారం బొమ్మన సెంటర్‌లోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ముందు ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రామనారాయణ ముఖ్యఅతిదిగా హాజరౌతారని, కావునా ఖమ్మం నగరంలోని జర్నలిస్టు మిత్రలందరూ హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.




# అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలి

**-మణుగూరులో పునరావాస కేంద్రాన్ని సందర్శించిన డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ శిరీష**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 :*



అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని, అందరూ షిఫ్టు వారిగా సమయ పాలన పాటించాలని డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ శిరీష అన్నారు. ఆమె శనివారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు వరద బాధితుల పునరావాస కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతోపాటు అవసరమైన అన్ని రకాల మందు అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్యంగా పాము కాటు, షుగర్, రక్తపోటు మందులు ప్రజలకు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి వారికి అవసరమైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వో డాక్టర్ పర్షియానాయక్, ఎంసీహెచ్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య, డాక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

**- వట్టం నారాయణ దొర**

*మణుగూరు రూరల్,జూలై 29 ప్రభాతవార్త:*



ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన ముంపు భారిన పడిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పినపాక నియోజకవర్గ నాయకులు వట్టం నారాయణ దొర డిమాండ్ చేశారు. ఆయన శనివారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాన్ని నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముంపు బారిన పడిన ప్రతి కుటుంబానికి రూ.25వేల ఆర్థికసాయం అందించాలని,50కేజీల బియ్యం,నిత్యావసర సరుకులను నేరుగా బాధిత కుటుంబాల ఇళ్లకే పంపాలన్నారు. బాధితుల్లో ఎక్కువగా కూలి పని చేసుకోని జీవించే వారే ఉన్నారని పునరావస కేంద్రాల నుండి ఇళ్లకు వెళ్ళకా ఉపాధి తొరికే వరకు ప్రభుత్వం వారిని ఆదుకోవాలన్నారు. పత్తి,వరి సాగుచేస్తున్న రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొడ్డి కృష్ణ,బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి మధుసూధన్‌రావు,ఎస్‌కె ఖరిమునీస్సా బేగం,సతీష్,ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో పీర్ల పండుగ

*మణుగూరు రూరల్,జూలై 29 ప్రభాతవార్త:*



మొహర్రం వేడుకల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలోని గాంధీ బొమ్మ సెంటర్, శివలింగాపురం, శేషగిరినగర్,పివీ కాలనీ తదితర ఏరియాల్లో అత్యంత భక్తి శ్రద్దలతో మొహరం వేడుకలు జరుపుకున్నారు. హిందు,ముస్లీం ఐకమత్యానికి ప్రత్యేకత పీర్ల పండుగ.. కుటుంబ సభ్యులంతా రోజంతా ఏమి తినకుండా ఉపవాసం చేసి భక్తిభావంతో పండుగ జరుపుకుంటారు. పీర్లకు రంగురంగుల దట్టీలు,పుష్ప మాలలు వివిధ వెండి గొడుగులు ,నాగాభరణాలతో శోభాయమానంగా అలంకరి,గుమ్మటాన్ని తొడిగి పీర్లను డప్పు,వాయిద్యాల నడుమ గ్రామాల్లో ఉత్సవం నిర్వహించారు.భక్తులు పప్పులు,బొరుగులు,బెల్లం,కొబ్బరికాయలు సమర్పించారు. ఈ వేడుకల్లో కొత్తపల్లి సీతారాములు,సత్యనారాయణ,మహేష్,సైదులు,సాంబశివరావు, గ్రామస్తులు,మహిళలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు బియ్యం పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 :*



మణుగూరు పట్టణంలోని శేషగిరినగర్ గ్రామం వరద బాధిత కుటుంబాలను మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ శనివారం పరామర్శించారు. ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం పంపిణీ చేశారు. సామాజిక కార్యకర్త కర్నె రవి, దామల్ల లక్ష్మణ్, నగేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీడబ్ల్యూయూ మహాసభలు జయప్రదం చేయాలి

**-మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రటసీ వై.రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 :*



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మణుగూరు బ్రాంచి 12వ మహాసభలను జయప్రదం చేయాలని మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రటసీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన శనివారం పీవీ కాలనీ ఏఐటీయూసీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆగస్టు 4న పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో మహాసభలు నిర్వహించనున్నట్లు, ఈ మహాసభలకు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్యలు హాజరవుతారని అన్నారు. మణుగూరు ఏరియా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. యూనియన్ నాయకులు బి.వీరస్వామి, ఆవుల నాగరాజు, మేకల ఈశ్వర్, గోపిశెట్టి శివయ్య, సురేందర్, శ్రీనివాసరావు, పుల్లారావు, గొప్ప సుధాకర్, రవికుమార్, యోహాన్, శంకర్‌రావు, మల్లేష్, గణపతి, భాస్కర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన బీజేపీ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 :*



మండలంలోని గోదావరి వరద ముంపు గ్రామాలు కమలాపురం, చిన్న రాయిగూడెంలో శనివారం పినపాక నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ పున్నం భిక్షపతి ఆధ్వర్యంలో నాయకులు పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుందని వరద ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు, భూక్య ప్రసాద్, లింగంపల్లి రమేష్, బీరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ వల్లభనేని రమణ

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 :*



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు మండలం కూనవరం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు వల్లభనేని రమణ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు గులాభి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 :*



మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు శనివారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేసిన



వరద బాధితుల పునరావాస కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వరద బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, కత్తి రాము, రవి, వీరన్న బాబు, వేముల లక్ష్మయ్య, బర్మావత్ నర్సింహారావు, శ్రీను, రమణ తదితరులు పాల్గొన్నారు.

**గోదావరి వరద ఉధృతిని పరిశీలన :** మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు శనివారం మండలంలో పర్యటించి గోదావరి ఉధృతిని పరిశీలించారు. వరద ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే గోదావరి పరివాహక ప్రాంతం గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రానికి అధికారులు తరలించి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, కత్తి రాము, రవి, వీరన్న బాబు, వేముల లక్ష్మయ్య, బర్మావత్ నర్సింహారావు, శ్రీను, రమణ, నూకారపు రమేష్, సృజన్, రవి ప్రసాద్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి స్టట్ ఇంక్లైన్ ప్రమాద మృతులకు శ్రద్ధాంజలి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలో మొహర్రం రోజు సింగరేణి కాలరీస్ ఇల్లెందు ఏరియా స్ట్రట్ ఇంక్లైన్ గని ప్రమాదంలో మరణించిన అధికారులు, ఉద్యోగులకు జీఎం జాన్ ఆనంద్, ఇతర అధికారులు శనివారం శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జీఎం జాన్ ఆనంద్ మాట్లాడుతూ 1938లో ఇల్లెందులో దాదాపు 37 మంది పురుషులు, 6 మహిళా ఉద్యోగులు మొత్తం 43 మంది ఉన్నట్లు చరిత్ర చెబుతుందని, ఆ రోజులలో సింగరేణిలో పనిచేయడానికి ఎవరూ పెద్ద కులాల వారు ముందుకు రాని పక్షంలో ప్రాణాలకు విలువ ఇవ్వని ఇతర రాష్ట్రంలోని నివశిస్తున్న ఉత్తర్‌ప్రదేశ్ నుంచి పాసీ కులస్తులను, ఇతరులను తీసుకొచ్చి బొగ్గు వెలికితీత పనులకు ఉపయోగించే వారని ఈ 43 మందిలో ఆరుగులు పాసి కులస్తులు అసువులు బాసినట్లు సింగరేణి చరిత్ర చెబుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఏటా వారి జ్ఞాపకార్థం మొహర్రం రోజు గని ప్రదేశంలో సంస్మరణ సభ నిర్వహించి శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలిపారు. నాడు వారు వేసిన బాటలే నేటి భావితరానికి నాంది అయ్యాయన్నారు. ఆనాడు 1886లో డా.కింగ్ అనే భూగర్భ శాస్త్రవేత్త ఇల్లెందు పరిసర ప్రాంతాల్లో బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని కనుగొన్నారని తెలిపారు. అప్పుడు ఉన్న బ్రిటీషర్స్ దక్కన్ కంపెనీ పేర 1889లో ఇక్కడ బొగ్గు బావులు తవ్వడం ప్రారంభించి మొట్టమొదటి సారిగా సింగరేణిలో 59,671 టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తూ 49 సంవత్సరాలు పనిచేస్తున్న క్రమంలో దురదృష్టవ శాత్తు 1938 మార్చి 12వ తేదీ ఒక పెద్ద ప్రమాదం సంభవించిందన్నారు. ఆనాడు ఈ బ్రిటిషర్స్ కింగ్‌సీం ద్వారా చక్కటి నాణ్యమైన బొగ్గును తీస్తూ వస్తున్న సమయంలో ఒక ప్యానల్ స్ట్రట్ ఇంక్లైన్‌కు దగ్గరగా 100 మీటర్ల లోతులో ఉన్న దానిని 1937లో ప్రారంభించారని, 9 నెలలుగా పనిచేస్తున్నారని ఆ సమయంలో ఈ సాండ్ స్టోవింగ్ లేటెస్ట్ టెక్నాలజీ లేక కేవలం కేవింగ్ మెథడ్ ద్వారా పనిచేశారని తెలిపారు. ఐసోలేషన్ గోడలు కట్టడం కొరకు అక్కడ ఉన్న షెల్ బొగ్గు పెల్లలతో గోడలు నిర్మించడం కొరకు పై నుంచి బోర్వెల్ వేసి దాని ద్వారా మట్టినీరు పంపించి గోడలు నిర్మించే ప్రక్రియ జరుగుతున్న సమయంలో 1938 మార్చి 12న దాదాపు రాత్రి 11 గంటల ప్రాంతంలో ఇక్కడ ఈ ప్రదేశంలో ఉన్న గనుల మేనేజర్ ఆర్ఎల్ యాండ్రూస్ ఆధ్వర్యంలో పని జరుతున్న తరుణంలోఅక్కడ ఒక పెద్ద బండ కూలడంతో కార్బన్ మోనాక్సైడ్ బయటకు వచ్చి గోడలు పడిపోవడం జరిగిందని అదే సమయంలో అక్కడ పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు వెంటనే వెలువడిన విషవాయువుని పీల్చడం ద్వారా ప్రాణాలు కోల్పోయారని వివరించారు. ఈ సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా యాజమాన్యం మొహర్రం పండుగ రోజు సెలవు దినంగా, ఇల్లెందు ఏరియాలో ప్రతి శుక్రవారం వారంతపు సెలవు దినంగా ప్రకటించిందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏజీఎం ఐడీ ఎం.గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ ప్రభాకర్‌రావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం విజయశేఖర్‌బాబు, ఇతర అధికారులు బాలాజీ నాయుడు, మహేష్, యూసఫ్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

# ఏజెన్సీని ఎండబెట్టి ఆంధ్రాకు నీళ్లు ఇవ్వడం ద్రోహం

- భక్తరామదాసు పై ఉన్న ప్రేమ రోళ్లపాడుపై ఎందుకు లేదు- ఆదివాసీ జిల్లాలకు అన్యాయం జరుగుతున్నా మాట్లాడని ఎమ్మెల్యేలు
- సీతారామ ప్రాజెక్టుతో రోళ్లపాడు ద్వారా నీరందించాలి- రౌండ్ టేబుల్ సమావేశంలో రాజకీయ పార్టీల నేతల డిమాండ్



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :** గోదావరి నీటి కోసం ఏర్పాటు చేయబడిన సీతారామ ప్రాజెక్టు నీళ్లను జిల్లాలోని ఏజెన్సీ మండలాలకు ఇవ్వకుండా ఖమ్మం జిల్లా నుంచి ఆంధ్రా ప్రాంతానికి తరలించే కుట్రలు మానాలని రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు డిమాండ్ చేశారు. 2016 ఫిబ్రవరిలో రోళ్లపాడులో ప్రాజెక్టు నిర్మాణానికి ముఖ్యమంత్రి స్వయంగా శంకుస్థాపన చేసి ఇచ్చిన హామీ ప్రకారం నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సాగునీరు అందించాలని, మైదాన ప్రాంతానికి ఖమ్మం ద్వారా ఆంధ్రాకు దోచిపెడుతున్న ముఖ్యమంత్రి కుట్రలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని రాజకీయ పార్టీల నేతలు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గౌని ఐలయ్య తెలిపారు. ఆదివసీ ప్రజలను మోసం చేసే జిల్లాకు అన్యాయం చేసి బీఆర్ఎస్ విధానాన్ని మానుకోవాలని దానిపై గిరిజన ఎమ్మెల్యేలు మౌనంగా ఉండటం విడ్డూరమన్నారు. సీమాంధ్ర దోపిడీకి జైకొట్టడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా నాయకులు నబి, సీపీఐ నాయకులుదేవరకొండ శంకర్, ప్రజా పంథా నాయకులు ఆర్ఎస్సీ బోస్, తెలుగుదేశం పార్టీ నాయకులుముద్రగడవంశీ,కాంగ్రెస్ నాయకులు హరికృష్ణ, న్యూడెమోక్రసీ నాయకులు జె.సీతా రామయ్య, రైతు సంఘాల నాయకులు బంధం నాగయ్య, ఊక్లా, మోకాళ్ల రమేష్, మహబూబ్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రాసుద్దీన్, భయ్య శార, ఉమా, కొండపల్లి శ్రీను, ఎల్.రవి, నర్సింగ్, గణేష్, వెంకయ్య పాల్గొన్నారు.

# ఇల్లెందులపాడు చెరువు వద్ద ఎంపీ కవిత పూజలు

**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మత్తడి పోస్తున్న ఇల్లెందులపాడు చెరువు వద్ద మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మత్తడి ప్రాంతాన్ని, చెరువు కట్ట ప్రాంతాన్ని పరిశీలించారు. వరదల వల్ల ఏమైనా నష్టం జరిగిందా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో



మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, రెండో వార్డు కౌన్సిలర్



కటకం పద్మావతి, తహసిల్దార్ కృష్ణవేణి, మున్సిపల్ కమీషనర్ కుమారస్వామి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక మోహరం

**మహబూబాబాద్, జూలై29, ప్రభాతవార్త** మత సామరస్యానికి ప్రతీకగా మోహరం పండుగ నిలుస్తుందని మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్ అన్నారు. శనివారం మోహరం పండుగను పురస్కరించుకొని పీరీల ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇస్లాం దర్మ సంస్థాపన కోసం, ప్రజాస్వామ్య రక్షణ కోసం అస్సెన్ హుస్సెన్ ఆయన అనుచరులతో చేసిన త్యాగాలను స్మరించుకుంటూ పిరీల పండుగను జరుపుకుంటారన్నారు. గత తొమ్మిది రోజులు నుండి కన్నుల పండుగగా చేసుకుంటున్న పిరీల పండుగ చివరి రోజు అయిన పదొవ రోజున ఊరేగిం పుగా వెళ్లి మొదటిరోజున ఎక్కడి నుండి తెస్తారో అట్టి స్థలంలోకి తీసుకెళ్లి అక్కడ ఉంచుతారు దీంతో మోహారం పండుగ పూర్తయినట్లు అవుతుందని అంటుంటారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి.ఆరుణ్, ప్రసాద్ నాయక్, రమేష్‌నాయక్, వెన్నమల్ల వెంకటస్వామి, కత్తిస్వామి, శ్రీపాల్‌రెడ్డి, రియాజ్ అన్సారి, వంశీనాయక్, సత్య మనోరమ్మ, వీరేందర్, విష్ణు, నరేష్, శ్రీనివాస్, రాము, విజయ, అరుణ్‌నాయక్, ఫరూక్ పాల్గొన్నారు.




## కోయగూడెం ఉపరితలగనిలో పర్యటించిన డైరెక్టర్



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి డైరెక్టర్ (పిపి) జి.వెంకటేశ్వరరెడ్డి శనివారం ఇల్లెందు ఏరియాలోని కోయగూడెం ఉపరితలగనిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఓసీ పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. రోజువారి బొగ్గు ఉత్పత్తి, ఓబీ బ్లాస్టింగ్, లోడింగ్ పనులను ప్రాజెక్టు అధికారి ప్రహల్లాద్‌ను అడిగి తెలుసుకున్నారు. తర్వాత ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లోక్ష్యాలను అధిగమించాలని, అలాగే వర్షం కారణంగా బొగ్గు ఉత్పత్తిలో ఎలాంటి ఆటంకం రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రక్షణతో కూడి ఉత్పత్తి తీయాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని కోరారు. ఆయన వెంటన సర్వే అధికారి నరేష్, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదివాసి సంఘాలన్నీ తీర్మానించాయి. ఇల్లెందు పరిధిలోని కరెంట్ ఆఫీస్ ఏరియాలో ఐటీడీఏ ప్రాంగణంలో శనివారం ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలోఈసం నరసింహారావు దొర మాట్లాడుతూ ఆదివాసీ దినోత్సవానికి విద్యార్థులు, ఉద్యోగులు, మేథావులు, ఆదివాసీ ప్రజలు, దొర, పటేళ్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఆరోజు కార్యక్రమాన్ని ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు నుంచి ప్రారంభమై కొత్త బస్టాండ్ సెంటర్‌లోని కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి, జెండా ఎగురవేసిన అనంతరం సభ నిర్వహిస్తామని వివరించారు ఆదివాసీ ప్రజానీకం పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, జేఏసీ కోకన్వీనర్లు చింతా ఉపేందర్, వట్టం కన్నయ్య, మీసాల రామచంద్రు, తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షులు సూవర్ణపాక ప్రభాకర్, రాష్ట్ర నాయకులు దనసరి రామ్మూర్తి మండల అధ్యక్షుడు సువర్ణపాక రామారావు, ఏఎస్‌పి మండల నాయకుడు కిన్నెర కిశోర్ పాల్గొన్నారు.

## స్టేషన్ బస్తీలో మొక్కలు పంపిణీ



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :** తెలంగాణకు హరిత హారం కార్యక్రమంలో భాగంగా శనివారం ఇల్లెందు మున్సిపాలిటీలోని 20వ వార్డులో మొక్కలు పంపిణీ కార్యక్రమం మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత ప్రారంభించారు. ఎంఎల్ఏ హరిప్రియ సూచనతో, మున్సిపల్ చైర్మన్ డి.వెంకటేశ్వరరావు సహకారంతో 20వ వార్డులో ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టినట్లు వార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో వీర్ల శ్రీను, హరిప్రసాద్, తహెర్‌పాషా, నవాజ్, ప్రకాష్, సుమన్, పద్మ, వీర్ల లక్ష్మి, చిర్ర లక్ష్మి, ప్రశాంత్, సురేష్, వరలక్ష్మి పాల్గొన్నారు.

## భూషమ్మ కుటుంబాన్ని పరామర్శించిన రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి



**కామేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గోళ్ళ వెంకట్రామయ్య సతీమణి భూషమ్మ ఇటీవల మృతి చెందటంతో శనివారం నిర్వహించిన ఆమె దశదిన కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు పరామర్శించి భూషమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మనోధైర్యం కల్పించారు. రామ్‌రెడ్డి కుటుంబంతో పాటు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, స్థానిక ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు పుచ్చకాయల అప్పారావు, వార్డు మెంబర్ నల్లమోతు వెంకటనర్సయ్య, నాయకులు మద్దినేని నర్సింహారావు, కామేపల్లికి చెందిన రాయల లక్ష్మయ్య, పుచ్చకాయల సత్యనారాయణ, పుచ్చకాయల నాగరాజు, పుచ్చకాయల ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## టేకులతండాలో ఘనంగా పీర్ల పండుగ



**కామేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం టేకులతండా గ్రామంలో గత 150సంవత్సరాలుగా పూర్వీకుల నుండి వంశపారపర్యంగా పీర్ల పండుగను జరుపుకుంటున్నారు. గ్రామంలో అందరూ (100)శాతం లంబాడీలు గత 450సంవత్సరాలకు పైబడి స్థిర నివాసం ఏర్పరచుకొని వ్యవసాయ, రోజువారి కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. గత 150సంవత్సరాలు క్రితం ప్రక్క మండలం నుండి కొన్ని పీరీలు ఈ గ్రామాలకు తరలివచ్చాయి. వాటిని అదృష్టంగా భావించి ఆనాటి నుండి క్రమం తప్పకుండా అత్యంత పవిత్రతో భక్తిశ్రద్ధలతో బంధువులందరినీ ఆహ్వానించుకొని ఇండ్లు, పశువులను అలంకరించుకొని, కొత్త వస్త్రాలు, తినుబండారాలతో 11రోజులు పండుగ జరుపుకుంటారు. ఈ 11రోజులలో ఒక్కొక్క రోజు ఒక్కొక్క పవిత్రతను చాటుతు రాత్రి, పగళ్ళు వేషదారణ కోలాటం, ప్రత్యేక నృత్యాలతో సందడిగా జరుపుకుంటారు. పీరీలను వీరు అలంకరించే విధానం ఎంతో ఆకర్షణీయంగా అందంగా ఉంటుంది. 11వ రోజు చివరి రోజు గ్రామంలోని ప్రతి గడపకు తిరుగుతూ ప్రతి ఇంటిని పవిత్రతో దీవిస్తారు. భక్తులు తమ మొక్కులను చెల్లించుకుంటారు. పీరీల పేర్లు రడా హుస్సేన్, లాల్ సాహెబ్, హిమాం ఖాసీం, మల్చూరు సాహెబ్, హుస్సేన్, గ్రామ నాయక్, ఆర్బారీలు, వెంకట్రామ్, జేత్యా, దూప్‌సింగ్, కిషన్ మాన్సింగ్, భద్రాజి, అమ్మ, రాంబాబు, వెంకట్యా, రమేష్, నందా, వీరన్న, నరేష్, వెంకటేష్, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు ఏర్పాటు

**కామేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:**

కామేపల్లి గ్రామ పంచాయితీలో పలు చోట్ల వీధి దీపాలు లేకపోవడం, మరికొన్ని చోట్ల విద్యుత్ సమస్య వల్ల లైట్స్ పగిలిపోవడంతో భారీ వర్షాల దృష్ట్యా ఇన్‌చార్జీ సర్పంచ్ అజ్మీర అర్జున ఆధ్వర్యంలో వీధి దీపాలను శనివారం ఏర్పాటు చేశారు. ఆదివారం కూడా మరికొన్ని చోట్ల వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా కామేపల్లి క్రాస్ రోడ్ వద్ద పగిలిపోయిన ఇంకుడు గుంతకు మూత ఏర్పాటు చేసి పరిసర ప్రాంతాలలో బ్లీచింగ్ చల్లారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ 2వ, సంతకం దారుడు రాయల లక్ష్మణరావు, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్ కుమార్, గ్రామస్తులు భూక్యా లాలు, చిప్పలపల్లి పుల్లయ్య, ఎండి జావీద్, ఎన్నమాల ముత్తయ్య, ఆరుద్ర బ్రహ్మం, అమిరబోయిన తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమ్మసేవాసదనానికి బియ్యం వితరణ



**అశ్వారావుపేట రూరల్, జూలై 29 ప్రభాతవార్త:**

పట్టణంలోని అమ్మసేవాసదనం ఆశ్రమానికి వాసవిక్లబ్ ఆధ్వర్యంలో శనివారం బియ్యం వితరణగా అందజేశారు. భోగవల్లి ఆకాష్ పుట్టిన రోజు సందర్భంగా 26 కేజీల బియ్యం, మరో అజ్ఞాత వ్యక్తి ఏర్పాటు చేసిన 26 కేజీల బియ్యంను వాసవిక్లబ్ అధ్యక్షులు శీమకుర్తి సుబ్బారావు, భోగవల్లి రాంబాబుల ఆధ్వర్యంలో అందజేశారు. అదే విధంగా ఆకాష్ పుట్టిన రోజు సందర్భంగా వృద్ధులకు బిస్కెట్‌లు పంపిణీ చేశారు.

## పేటలో పారిశుద్ధ్య పనులు

### రెండు రోజులు పనులు చేయనున్న జిపి కార్మికులు




**అశ్వారావుపేట రూరల్, జూలై 29 ప్రభాతవార్త:**

భారీ వర్షాల నేపథ్యంలో అతలాకుతలం అవుతున్న ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు గ్రామ పంచాయతీ కార్మికులు శనివారం విధుల్లో పాల్గొన్నారు. జెఏసి పిలుపు మేరకు కార్మికులు ఒకమెట్టు దిగి వచ్చిన కార్మికులు శనివారం, ఆదివారం



రెండు రోజులు పారిశుద్ధ్య పనులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఒకపక్క సమ్మెలో భాగంగా 24వ రోజు నల్లబ్యాడ్జీలు ధరించి పనులు చేశారు. ఇదిలా ఉండగా పట్టణంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, ఎంపిడిఓ శ్రీనివాస్‌లు పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో కార్మికులు పనులు చేపట్టారు.

## రైతు బంధు డబ్బులపై ఆందోళన వద్దు

**దమ్మపేట ఏజెన్సీ, జూలై 29, ప్రభాతవార్త:**

రైతు బంధు డబ్బులు ఇకపై రావని సోషల్ మీడియాలో కొందరు చేస్తున్నా దుస్ప్రచారాలను రైతులు నమ్మవద్దని టీఎస్ ఆయిల్‌ఫామ్ అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు, దమ్మపేట సొసైటీ అధ్యక్షులు రావు జోగేశ్వరరావు అన్నారు. శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సోషల్ మీడియాలో ఇటువంటి మాటలు నమ్మి రైతుల ఆందోళన చెద్దవద్దని అది ఒక అపోహ మాత్రమే అని ఐదు ఎకరాల భూమికి మించి ఉన్న రైతులకు కూడా రైతు బంధు డబ్బులు వారి వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని అన్నారు.







## పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్న జిపి కార్మికులు





**దమ్మపేట, జూలై 29 ప్రభాతవార్త:**

మండలంలోని 31 గ్రామ పంచాయతీ కార్మికులు శనివారం సేవాభావంతో ఒకపక్క నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతూనే పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్నారు. కార్మికులు పంచాయతీల్లో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పనులను చేయడం జరిగింది. అధిక వర్షాల వలన ప్రజలకు ఎటువంటి అంటువ్యాధులు వ్యాపించకుండా సమ్మె కొనసాగించుకుంటూనే పనులు చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల గురించి ఆలోచించి మంత్రివర్గ సమావేశంలో కార్మికుల గురించ ఒక నిర్ణయం తీసుకొని సమ్మె విరమింప చేసే దిశగా ఆలోచన చేయాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన హక్కులను ఆమోదించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 31 గ్రామ పంచాయతీల కార్మికులు పాల్గొని పలు పారిశుద్ధ్య పనులు చేశారు.

## గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం



**దమ్మపేట, జూలై 29 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని దుర్గంగొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో పట్వారిగూడెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ముందస్తుగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు గాను డాక్టర్ దివాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి అనారోగ్య సమస్యలను తెలుసుకున్నారు. జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి టెస్టులు చేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీచ ఏశారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యార్థులను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో కాంగ్రెస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

**అశ్వారావుపేట అర్బన్, జూలై 29 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నారాయణపురం పంచాయతీలో శనివారం కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత వారం రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అంటువ్యాదులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించారు. మురుగునీరు ఇంటి పక్కన నిల్వ లేకుండా చూసుకోవాలని, దోమకాటుకు గురికాకుండా చూసుకోవాలని తెలిపారు. అధికారులు ముందస్తు చర్యల్లో భాగంగా గిరిజన గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ నాయకురాలు పెద్దపూడి సత్యవతి, పరిటాల సందీప్ కుమార్, చిన్నంశెట్టి నాగేంద్ర, నరేష్, నులకాని శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, రామకృష్ణ, మధు, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ దశలోనే కూలిపోతున్న అభివృద్ధి పనులు



**కారేపల్లి, జూలై 29, ప్రభాతవార్త :** రూ. లక్షలు వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న రైల్వేస్టేషన్ పనులలో నాణ్యత లోపించడంతో ప్రారంభ దశలోనే నిర్మాణాలు పడిపోతుంటే పట్టించుకోని రైల్వే శాఖ పనితీరుకు నిదర్శనం. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... ఖమ్మం జిల్లా కారేపల్లి మండల పరిధిలో చర్లపల్లి వద్ద రూ. 8కోట్లతో అత్యాధునిక నూతన రైల్వే స్టేషన్ నిర్మాణ పనులు జరుగు తున్నాయి. ఒకవైపు నిర్మాణాలు కొనసాగు తుంటేనే మరోవైపు బీటలు వారి ప్రహారీ గోడ పడిపోయింది. పనులను దగ్గరుండి చూడాల్సిన సంబంధిత ఇంజనీరింగ్ విభాగం రైల్వే అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ నిబంధనలు పాటించకకుండా నాసిరకంగా పనులు చేయడంతో ఓ వైపు నిర్మాణాలు జరుగుతుండగానే మరో వైపు కూలుతున్నాయి. దుబ్బకంకరపొడితోనిర్మాణం చేయడంతో కట్టిన ప్లాట్ఫాం గోడ కూలిపోయింది. రైల్వే స్టేషన్ కోసం కట్టే గుదుల కూడా బీటలు బారతున్నాయి. గాంధీనగర్ రైల్వే స్టేషన్‌కు కిలోమీటర్ దూరంలో కోల్‌లోడింగ్‌పాయింట్, ప్రయాణీకులకు అందుబాటులో ఉండే విధంగా అన్ని హంగులతో నిర్మిస్తున్న ఈ రైల్వే స్టేషన్ పనులకు రూ. కోట్లు రైల్వే శాఖ ఖర్చు చేస్తున్న ఉపయోగం లేకుండా పోతుంది. ప్రస్తుత నిర్మాణాలు ఎంత కాలం ఉంటాయనేది ప్రశ్నార్ధకంగా మారింది. ఇప్పటికైనా రైల్వే శాఖకు సంబం ధించి పర్యవేక్షణ అధికారులు రైల్వే స్టేషన్ నిర్మాణ పనులపై తగు విచారణ నిర్వహించి నాణ్య తగా పనులు జరిగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. జరుగుతుండటంతో ప్రయాణీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కుంగిపోయిన నూతన రహదారి నిర్మాణం



**పర్యవేక్షణ లోపానికి నిదర్శనం**

**కారేపల్లి, జూలై 29, ప్రభాతవార్త :** రహదారుల నిర్మాణం చేపడుతున్నప్పుడు పర్యవేక్షణ లోపంతో పాటు ఇంజనీరింగ్ విభాగం అధికారులు లోపాలను గుర్తించకపోవడం పనులు చేపట్టిన కాంట్రాక్టర్ నాణ్యత లోపించి పనులు నిర్వహించడం విరసి నూతన రోడ్డు ప్రారంభంలోనే కుంగిపోయిన తీరుకు నిదర్శనం. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి మండలం గాంధీనగర్ నుండి గాదెపాడు వయా అలుగు ద్వారా చెరువు కట్టపై సుమారు రూ. 2కోట్లకు పైగా వ్యయంతో నూతన బీటీ నిర్మిణం పనులు చేపట్టారు. దీనికనుగుణంగా కంకర పనులు పూర్తి అయ్యాయి. అయితే గాదెపాడు అలుగు సమీపంలో బ్రిడ్జి వద్ద నుండి ఒక పర్లాంగ్ సైడ్ వాల్ నిర్మానం లేకుండానే మట్టి పోసి దానిపై కంకర వేశారు. అయితే 4రోజులుగా కురిసిన భారీ వర్షాలకు గాదెపాడు అలుగుకు భారీ వరద నీరు చేరడంతో బ్రిడ్జి ప్రక్కన నూతన రోడ్డు కుంగిపోయింది. ప్రారంభంలోనే ఇలా ఉంటే అసలు ఈ రోడ్డు వరద తాకిడికి ఉంటుందా...? లేదా...? అనేది ప్రశ్నార్ధకంగా మారింది. ప్రదానంగా రోడ్ల నిర్మాణంలో సంబందిత ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ లేకపోవడం ఇలాంటి దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సరి అయిన చర్యలు తీసుకోవాలని బాధిత గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# సమ్మె చేస్తున్నప్పటికి సర్కార్ స్పందించకపోవడం బాధాకరం



**కామేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలను సత్వరమే పరిష్కరించి ఆదుకోవాలనిగ్రామ పంచాయితీ వర్కర్ల సంఘం మండల అధ్యక్షులు నరాటి నాగేశ్వరరావు,మేకల మల్లిఖార్జున్‌రావు,శీలపాక శేషయ్య డిమాండ్ చేశారు.కామేపల్లి మండల వ్యాప్తంగా గ్రామ పంచాయితీ కార్మికులు శనివారం 24వ,రోజు సమ్మెలో భాగంగా ర్యాలీ ద్వారా నిరసన వ్యక్తం చేశారు.వారాల తరబడి సమ్మె చేస్తున్నప్పటికి సర్కార్ స్పందించకపోవడం బాధకరమన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు నిరవధిక దీక్షలు కొనసాగిస్తామని కార్మికులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వర్ల ఈసాక్, మేకల రామారావు, జర్పుల దశరద్, వీరు, అజ్మీర రమేష్‌నాయక్, నవీన్,కన్నెబోయిన హన్మంత రావు, పెరుగు శ్రీను, భక్తీయా, మల్లెంపాటి వెంకటేశ్వర్లు,పాషా, కిషన్, బద్యా, భరత్, హతిరాం, రామా, సురేష్, వంశీ, ధర్మా, రమేష్,హేమ్లా, ఆనందరావు, అనంతరాములు,పోలేపల్లి వెంకటేశ్వర్లు,ఏపూరి ఉపేందర్ పాల్గొన్నారు.కాగా కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికి సర్కార్ స్పందించకపోవడం సిగ్గుచేటని ప్రజాపంధా మండల కార్యదర్శి ఎన్వి రాకేష్,సిపిఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ అన్నారు.ఇక నైనా జ్యాపం చేయకుండా కార్మికులను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేని యెడల కార్మికుల భాగస్వామ్యంతో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన సిఐ

**గార్ల, జులై29 ప్రభాతవార్త:**



గార్ల బయ్యారం సిఐగా కోట బాబురావు నూతనంగా పదవీ బాద్యతలు స్వీకరించిన అనంతరం గార్ల పోలీస్‌స్టేషన్‌ను శనివారం సందర్శించారు. ఆయన పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి సిబ్బంది వివరాలను తెలుసుకొని తగు సలహ సూచనలు చేశారు. అనంతరం మర్రిగూడెం క్రాస్‌రోడ్డులో నిర్వహించిన వాహనాల తనిఖీలో ఎస్సై బాణోత్ వెంకన్న, పోలీస్‌సిబ్బందితో కలిసి వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలను తనిఖీచేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యంసేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పని సరిగా హెల్మెట్ వినియోగించాలని సూచించారు. అనంతరం వరదనీటి ప్రవాహం తెలుసుకోవడానికి సమీపంలోని చెక్‌డ్యాంను సందర్శించి పాఖాలయేటి వరదనీటిని పరిశీలించారు. పూర్తిగా వరద ప్రవాహం తగ్గకుండా చెక్‌డ్యాం మీదుగా రాకపోకలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలోనే సురక్షితంగా ప్రసవాలు

**గార్ల, జులై29 ప్రభాతవార్త:**



ఎటువంటి ఆపరేషన్ లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షితంగా నిర్వహించే సాధారణ ప్రసవాలను గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ హనుమంతరావు కోరారు. శనివారం స్థానిక ఆసుపత్రిలో మండల పరిధి పూమ్యతండా గ్రామానికి చెందిన కేతావత్ నవ్య అనే గర్భిణీ స్త్రీకి సుఖవంతంగా సాధారణ ప్రసవం చేసి కెసిఆర్ కిట్టును అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్దికి ఎంతగానో కృషి చేస్తున్నారని, మెరుగైన నాణ్యమైన వైద్యం ఉచితంగా లభిస్తుందని, ప్రవేటు ఆసుపత్రులలో వేలరూపాయలు ఖర్చుపెట్టి వ్యయప్రయాసాలకు లోనుకాకుండా ప్రభుత్వ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పద్మ, విజయలక్ష్మి, తదితరులున్నారు.




## రక్తదాన శిబిరం ఏర్పాటు



**కారేపల్లి, జూలై 29, ప్రభాతవార్త :** వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ తనయుడు ఇన్‌కమ్ టాక్స్ కమిషనర్ లావుడ్యా జీవన్‌లాలన పుట్టినరోజు సంధ్బంగా శనివారం కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద రక్తదాన శిబిరాన్ని జీవన్‌లాల్ యువసైన్యం నాయకులు అజ్మీర వీరన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. రక్తదాన శిభిరాన్ని కారేపల్లి ఎస్సై రామారావు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ.... రక్తదానం చేయడం వల్ల నలుగురి ప్రాణాలను కాపాడవచ్చుని తెలిపారు. ఆపద సమయంలో మరొకరికి రక్తదానం చేసి ఆదుకోవడం పట్ల రక్తదాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, వైఎస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, జిల్లా నాయకులు బత్తులు శ్రీనివాసరావు, అడప పుల్లారావు, ఉసిరికాయలపల్లి ఎంపీటీసీ మూడు జ్యోతి, మోహన్, కోమట్లగూడెం ఎంపీటీసీ భూక్యా సోనీ జామల, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్‌నాయక్, సొసైటీ డైరెక్టర్ ఉపేందర్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి వితరణ



**కారేపల్లి, జూలై 29, ప్రభాతవార్త :** సింగరేణి గ్రామ పంచాయితీ పరిధిలోని బోయిన సీతయ్య భార్య భారతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించింది. వనివారం భారతమ్మ దశదిన కర్మలు జరుగుతాయన్న విషం తెలుసుకున్న వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ శుక్రవారం టీఆర్ఎస్ పార్టీ నాయకులను వారింటికి పంపి దశదినకర్మల కోసం కొంత ఆర్దిక సాయం అందజేశారు. ఈ సందర్బంగా నాయకలు మాట్లాడుతూ.... బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, మాజీ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆర్దిక సాయం చేయడం జరిగిందన్నారు. సింగరేణి గ్రామ పంచాయితీ ఎంపీటీసీ 2జడల వసంత, 10వ వార్డు సభ్యుడు షేక్ గౌసుద్దీన్, 1వ వార్డు సభ్యుడు గంగరబోయిన సత్యనారాయణ, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొంకెన రవి, ముదిరాజ్ కుల పెద్దమనిషి తురక రాంబాబు, మత్స్యశాఖ అధ్యక్షుడు తురక సాంబయ్య, కార్యదర్శి చింతల సంపత్, పాలిక వీరస్వామి, చింతల కృష్ణ, పందుల సాంబ, బోల కొమరయ్య, పేర్న వెంకటేశ్వర్లు, పెద్దమ్మ వెంకటనారాయణ, పందుల అశోక్, పెద్దమ్మ శ్రీకాంత్, దిండి సైదులు, గంగరబోయిన మురళి, షేక్ జాని, తదితరులు పాల్గొన్నారు.

## కక్ష్యసాధింపు చర్యలు విడనాడాలి

**గార్ల, జులై29 ప్రభాతవార్త:** గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మికులు గత మూడువారాలకు పైగా విధులను బహిష్కరించి నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం కనికరించడం లేదని ప్రభుత్వం కక్ష్యసాధింపు చర్యలకు పోకుండా తక్షణమే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, గ్రామపంచాయితీ కార్మికుల యూనియన్ రాష్ట్రనాయకులు బండ్ల అప్పిరెడ్డి,లు డిమాండ్ చేశారు.

# అత్యంత భక్తి శ్రద్ధలతో మొహరం పండుగ వేడుకలు

పెనుబల్లి, జూలై 29, (ప్రభాతవార్త)

మండల కేంద్రమైన పెనుబల్లితో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో మొహరం నెల పదవ రోజును పురస్కరించుకుని ముస్లిం సోదరులు అషుర్ ఖానా (పీర్ల చావిడి)లో మొహరం పండుగను జరుపుకున్నారు. ప్రత్యేక నైవేద్యం, మొక్కులు సమర్పించి పండుగ యొక్క ప్రాముఖ్యతను చాటుకున్నారు. మొహరం నెలతో ముస్లింల సంవత్సర క్యాలెండర్ ప్రారంభం అవుతుంది. పండుగ యొక్క ప్రాముఖ్యతను మత పెద్దలు వివరిస్తూ మొహరం నెల ప్రారంభం నెలవంకను చూసిన రోజు ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో అమరవీరుల ప్రతిమలను పూజిస్తారు. పదవ రోజును అషుర అని పిలుస్తారు. అషురా అనేది మొహరం నెలలో అతి ముఖ్యమైన రోజు. మొహమ్మద్ ప్రవక్త యొక్క మనుమలైన హసేన్, హుసేన్ కర్బలా యుద్ధ మైదానంలో విశ్వాస మార్గంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచితంగా పోరాడి ప్రాణాలు కోల్పోతారు. అలాంటి త్యాగవీరుల చరితను స్మరించుకుంటూ హసన్, హుసేనల్ కరుణ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుతూ రెండు రోజులు కఠిన ఉపవాసం ఉంటారని తెలిపారు. అనంతరం గ్రామంలోని వీధులలో పీరీలను ఊరేగిస్తూ మొహరం పండుగను ముగించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీం, గౌస్, హబీబ్, హనీఫ్, హుస్సేన్, రసూల్, కమాల్‌పాషా, మస్తాన్, బాజి, బాబు సాహెబ్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సదస్సును విజయవంతం చేయండి

## కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు శీలం

కల్లూరు, జూలై 29, (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కార మార్గాలు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్ణయాలు వంటి తదుపరి అంశాలపై రాష్ట్ర వ్యాప్తంగా జులై 31వ తేదీన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో జరిగే రైతు సదస్సుకు రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు శీలం బ్రహ్మారెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు అవగాహన సదస్సుకు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ముక్కా శ్రీధర్‌గౌడ్ ఆదేశాల మేరకు మండలాలవారీగా రైతన్నలు కిసాన్ సదస్సుకు తరలివచ్చే విధంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జాతీయ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ఇక్బాల్ సింగ్ కైరా, తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర సిఎల్‌పి నేత భట్టివిక్రమార్క ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతు సోదరులు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సదస్సులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై చర్చించడం జరుగుతుందని, రైతు సమస్యలపై ప్రభుత్వాల పనితీరును, పరిష్కారం కోసం ఏ విధంగా పోరాడాలో కిసాన్ కాంగ్రెస్ దిశా నిర్దేశం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇజ్జగాని శ్రీలత, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వణుకూరి నరసింహారెడ్డి, బిసి సెల్ మండల అధ్యక్షులు గోసు వెంకట కృష్ణ, గ్రామ కిసాన్ అధ్యక్షులు అబ్బూరి మార్కండేశ్వరరావు, వెలమరెడ్డి వెంకట రామిరెడ్డి, దొడ్డి ఏసురెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యరమల నర్సిరెడ్డి, పెనుగొండ సుధాకర్, గ్రామ కిసాన్ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ముమ్మరంగా వరి నాట్లు

కల్లూరు, జూలై 29, (ప్రభాతవార్త)

కల్లూరు మండల పరిధిలోని వానా కాలం పంటల్లో భాగంగా వరి నాట్లు సుమారు వెయ్యి ఎకరాల్లో వేస్తున్నట్లు వ్యవసాయ అధికారిణి రూప తెలిపారు. మండల పరిధిలోని చెన్నూరు, ఎర్రబోయినపల్లి, రఘునాథగూడెం, పుల్లయ్య బంజర, పాయ్‌పూర్, వాచ్యనాయక్ తండా తదితర గ్రామాలలో వెయ్యి ఎకరాలలో వరినాట్లు వేస్తున్నట్లు ఆమె తెలిపారు. మిగతావి రైతులు ఎదజల్లారు. మే జూన్ నెలలలో రైతులకు ముందస్తుగా ఎదజల్లే కార్యక్రమంపై అవగాహన కల్పించడంతో వ్యవసాయ బోర్లు, నేల బావులు, విద్యుత్ బోర్లు, బావులు, ఆయకట్టు పరిధిలో ఎదజల్లే కార్యక్రమంలో భాగంగా ముందస్తుగా అవగాహన కల్పించడంతో ఎదజల్లారు.



# దానగుణం, అణుకువ, సహనం, త్యాగానికి ప్రతీక మొహరం

తల్లాడ, జూలై 29, (ప్రభాతవార్త)

దానగుణం, అణుకువ, సహనం, త్యాగానికి ప్రతీక మొహరం అని ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఆచరించిన మొహరం వేడుకల్లో ఆయన పాల్గొని ముస్లిం సోదరులకు మొహరం దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీర్ల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోవెల కృష్ణయ్య, మారెళ్ళ దేవేందర్, నరసింహారావు, లాల్‌బేగ్, హుస్సేన్, నాగు, జాని, సిలార్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

హోమ గుండాన్ని సందర్శించిన ఎమ్మెల్యే...

మొహరం పండుగ సందర్భంగా తల్లాడలో ఏర్పాటు చేసిన హోమ గుండాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ముస్లింలతో మాట్లాడి హోమ గుండాన్ని కలియదిరిగారు. ఈ కార్యక్రమంలో షేక్ ఈసుబ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.






# ఓసీలను సందర్శించిన సింగరేణి డైరెక్టర్



సత్తుపల్లి, జూలై 30, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని జేవీఆర్ మరియు కిష్టారం ఓసీలను (పి అండ్ పి) డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి సింగరేణి జనరల్ మేనేజర్ షాలెం రాజుతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ వర్షం తగ్గుముఖం పట్టడం వల్ల బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. పవర్ ప్లాంట్స్ నందు బొగ్గు నిల్వలు తగ్గినందున వీలైనంత త్వరగా వారికి సరిపడ బొగ్గును చేయాలని అన్నారు. వర్షం తగ్గుముఖం పట్టడం వల్ల ఎటువంటి ఆటంకం లేకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి మరియు రవాణా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేవీఆర్ ఓసీ పివో ఎస్. వెంకటాచారి, కిష్టారం ఓసీ పీవో పి నర్సింహారావు, కాలరీ మేనేజర్ ఎం. వీరయ్య, కిష్టారం ఓసీ మేనేజర్ రామకృష్ణ, జేవీఆర్ ఓసీ సర్వే ఆఫీసర్ మధుసుధన్, జేవీఆర్ ఓసీ సర్వే ఆఫీసర్ శ్రీనివాస్, కిష్టారం ఓసీ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు అందజేత



పెనుబల్లి, జూలై 29, (ప్రభాతవార్త)

లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వియం. బంజర్ వారి ఆధ్వర్యంలో పెనుబల్లి బీసీ కాలనీకి చెందిన గొల్లమందల మోహనరావు అనే నిరుపేద వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్నందున వారి కుటుంబానికి శనివారం నిత్యావసర సరుకులను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ ఎస్‌కె. అబ్దుల్ సలాం, మిట్టపల్లి జనార్ధన్, ప్రెసిడెంట్ పోట్రు వెంకటేశ్వరరావు, సెక్రటరి సుంకర సత్యనారాయణ, ట్రెజరర్ పొన్నగంటి వినాయక ప్రసాద్, ఇమ్మిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ నాళ్ళ జయరాం, క్లబ్ సభ్యులు చవ్వా బాబురావు, బోడా చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# పొంగి ప్రవహిస్తున్న చెరువులు, అలుగులు

కల్లూరు, జూలై 29, (ప్రభాతవార్త)

కల్లూరు నీటిపారుదల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వారి పది మండలాల పరిధిలో 513 చెరువులకు గాను 189 చెరువులు అలుగులు పారుతున్నట్లు కల్లూరు ఎస్‌ఈ ఎం. ఆనంద్ కుమార్ తెలిపారు. కల్లూరు సర్కిల్ పరిధిలో సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల్లో 10 మండలాల్లో ఉన్న చెరువులు పూర్తిగా నిండుకుంటున్నాయని మరి కొన్ని అలుగులు పడ్డాయని తెలిపారు. మండలాల వారీగా కల్లూరు 83 చెరువులకు గాను 59, చెరువులు అదే విధంగా తల్లాడ 31 గాను 26, పెనుబల్లి 100, 21, సత్తుపల్లి 72, 17 వేంసూరు 754 మధిర 24 3, బోనకల్ 28 23, ఎర్రుపాలెం 33 4 ముదిగొండ 37 7, చింతకాని 43 25, మొత్తంగా 513 చెరువులకు గాను 189 అలుగులు పారి ప్రవహిస్తున్నట్లు కల్లూరు ఎస్‌ఈ తెలిపారు. అదే విధంగా లంకాసాగర్, ఆడవిమల్లేల మీడియం ప్రాజెక్ట్ అలుగు పడటంతో ఇంకా కొన్ని చెరువులు, అలుగులు పడతాయని ఈ సందర్భంగా తెలిపారు.



# అభివృద్ధి పథంలో ఏలూవారిగూడెం పంచాయతీ

## గ్రామ ప్రజల సంక్షేమమే నా ధ్యేయం

## సర్పంచ్ దేవరం దేవేందర్ రెడ్డి

తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :

తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామ పంచాయితీల అభివృద్ధి ధ్యేయంగా పెద్ద గ్రామ పంచాయితీలను పరిపాలన సౌలభ్యం కోసం 500 జనాభా కలిగిన గ్రామాలను గ్రామ పంచాయితీగా గుర్తించి





మన గ్రామ పంచాయితీలను ఏర్పాటు చేయగా మండల పరిదిలోని ఏలూవారిగూడెం గ్రామం బీరోలు పంచాయితీ పరిధిలో ఉండగా ముఖ్యమంత్రి కేసీఆర్ న్ణియంతో ఏలూవారిగూడెం గ్రామం నూతన పంచాయితీగా ఏర్పడి నుండి పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి సహాకారంతో గ్రామంలో సుమారు రూ. 40లక్షల వ్యయంతో కల్వర్టు నిర్మాణం గ్రామంలో 20మందికి దళితబందు నూతన గ్రామ పంచాయితీ వైకుంఠదామం పల్లె ప్రకృతి వనం నర్సరీ దళిత కాలనీలో విద్యుత్ స్తంబాలు ఏర్పాటు సుమారు రూ. కోటి అభివృద్ధి పనులు జరిగాయని ఆయన తెలిపారు. పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి ఆద్వర్యంలో రానున్న కాలంలో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని ఏలూవారిగూడెం గ్రామ పంచాయితీ ప్రజల సంక్షేమమే నాధ్యేయమని సర్పంచి దేవరం దేవేందర్‌రెడ్డి అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంతో పాటు పాలేరులో కందాల ఉపేందర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన వివరించారు. ఆయన వెంట ఉప సర్పంచన గాజుల ఉపేందర్ తదితరులు



పాల్గొన్నారు.

# సతీష్ కుటుంబానికి అండగా ఎమ్మెల్యే కందాళ

ఖమ్మం (రూరల్), ప్రభాతవార్త :

మున్నేరు వరద ప్రహాంలో గల్లంతై మరనించిన జలగం నగర్‌కి చెందిన పెంద్ర సతీష్ నిరుపేద కుటుబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక చొరవ తీసుకుని సంబందిత అధికారులతో మాట్లాడి, ప్రభుత్వం ద్వారా ఇచ్చే ఎక్స్‌గ్రేసియా రూ. 4లక్షల చెక్కును పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా నాయుడుపేట సర్కిల్ రామలీల ఫంక్షన్ మాల్ పునరావాస కేంద్రానికి వెళ్ళి బాధితులను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారి అందించే నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఖమ్మం రూరల్ మండల పరిధిలో ఇటీవల వచ్చిన వరదల వలన నష్టపోయిన మున్నేరు పరివాహక ప్రాంతంను బ్రిడ్జిపై నుండి



పరిశీలించారు.

***- వరదల కారణంగా ఇల్లు కూలిపోయిన బాధితులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే కందాళ***

గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలు నేపథ్యంలో మున్నేరు వదర ప్రహవ ప్రాంతాలు వికలాంగుల కాలనీలో శివరాత్రి కళావతి, మడికంటి జానకిరాములు, చేరుకుల కృష్ణ, దోమకొండ జాని, ఇల్లు కూలిపోగా విషం తెలుసుకున్న పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేదర్‌రెడ్డి రూ. 10వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించి మీ కష్టనష్టాల్లో అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

***- బాధితులకు ధైర్యం చెప్పి మేమున్నామంటూ భరోసా కల్పించిన ఎమ్మెల్యే కందాళ***

వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర సరులకు ఎమ్మెల్యే కందాళ పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన నిత్యావసర సరుకులను ఖమ్మం రూరల్ మండలం వికలాంగుల కాలనీలో వరద బాధిత కుటుంబాలకు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్‌లు స్వయంగా అందించారు.

## ముచ్చర్లలో యాంటీ లార్వా మందు పిచికారి



కామేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో పారిశుధ్య పనులను శనివారం ముమ్మరంగా నిర్వహించారు.అదే విధంగా పలుచోట్ల వర్షపునీరు నిల్వ ఉండి స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో స్పందించిన సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ కూలీల సాయంతో కాల్వలు కూడా తీయించి నీరు నిల్వ లేకుండా చేయించారు.యాంటీ లార్వా మందు పిచికారి చేయించారు.

## నష్టనివారణ చర్యలు చేపట్టాలి

సీరోలు, జూలై29, ప్రభాతవార్త

గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నష్టనివారణ చర్యలు చేపట్టాలని బిఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు తగరం నాగన్న డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని వర్షప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.

## మాదవిరెడ్డిని కలిసిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



తిరుమలాయపాలెం, జూలై 29, ప్రభాతవార్త :

కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మొట్టమొదటిగా పాలేరు నియోజకవర్గంలోని కాంగ్రెష్ రాష్ట్ర నాయకురాలు రామ సహాయం మాధవిరెడ్డిని తన నివాసంలో కలవగా శ్రీనివాస్‌రెడ్డికి మాధవిరెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఆమె బాగోగులును అడిగి తెలుసుకున్నారు. హాజరైన కార్యకర్తలను ప్రేమతో పలకరించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లక్ష్యంగా ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. మాధవిరెడ్డిని శ్రీనివాస్‌రెడ్డి కలిసినందున రాజకీయ పార్టీ నాయకుల్లో చర్చగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొరివి వెంకటరత్నం, మువ్వ విజయబాబు, మద్దినేని స్వర్ణకుమారి, చావా శివరామకృష్ణ, రామ్‌రెడ్డి, చరణ్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు లాజరస్ మండల నాయకులు వల్లోజీ తిరుమలేష్, ఆలేటి రాంబాబు, బండారుపల్లి శ్రీను, ఎల్లవుల రవి, గుగులోతు వీరన్న, తాళ్ళపల్లి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.




## బతుకమ్మతో జిపి కార్మికులు మానవహారం



నేలకొండపల్లి, జూలై 29 ప్రభాతవార్త:

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న రిలే నిరవధికదీక్ష సమ్మెలో భాగంగా 24వ రోజైన శనివారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు గల ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై గ్రామ పంచాయతీ కార్మికులు ఆటపాటలతో వినూత్నరీతిలో బతుకమ్మ ఆడుతూ మానవహారం నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులు అందరినీ పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది అందరికి హెల్త్‌కార్డులు ఇవ్వాలని వారు నినాధాలు చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల గౌరవాధ్యక్షుడు షేక్.రహమతుల్లా, ఉపాధ్యక్షులు ములుగురి వెంకటేశ్వర్లు, కార్యదర్శి పొట్టపింజర బాబు, ప్రధాన కార్యదర్శి జార్జి, కోశాధికారి వాసిపల్లి అనిత, ప్రఛార కార్యదర్శి ఎస్‌కే.మస్తాన్, సభ్యులు వంగూరి నాగరాజు, గండారపు సైదయ్య, సుధాకర్, కొలికపొంగు వీరబాబు, ఉస్మాన్, బాబు, భూక్య వెంకటేశ్వర్లు, వీరయ్య, బుచ్చిరాములు, జానమ్మ, వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌కుమార్ నియామకం పట్ల హర్షం

నేలకొండపల్లి, జూలై 29 ప్రభాతవార్త:



బిజేపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్‌ను బిజేపి పార్టీ జాతీయ నాయకత్వం నియామకం చేయడం పట్ల బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ హర్షం ప్రకటించారు. ఈ మేరకు బండి సంజయ్‌కుమార్‌ను శనివారం ఆయన హైదరాబాద్‌లో కల్సి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజేపి నాయకులు పాల్గొన్నారు.

## రాంచంద్రయ్య సేవలు మరువలేనివి

మహబూబాబాద్ రూరల్, జూలై29, ప్రభాతవార్త

దేశెట్టి రాంచంద్రయ్య సేవలు మరువలేనివని టిజెఎస్ జిల్లా అధ్యక్షుడు డోలి సత్యనారాయణ అన్నారు. శనివారం రెడ్యాల గ్రామంలో ఆయన ఇంటికి వెళ్లి రాంచంద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట పిల్లి సుధాకర్, కె.సుధాకర్ ఉన్నారు.

## ఘనంగా మొహరం వేడుకలు

కామేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:



కామేపల్లిలో ఘనంగా మొహరం వేడుకలను శనివారం జరుపుకు న్నారు.త్యాగాలకు ప్రతీకగా వేడుకలను గిరిజనులు, ముస్లీం సోదరులు సాంప్రదాయ బద్దంగా భక్తిశ్రద్దలతో కోలాహాలంగా జరుపుకున్నారు.వేడుకలను పురస్కరించుకొని గ్రామ పురవీధుల్లో పీర్లను మేళతాళాలతో ఊరేగించారు.పీర్లకు పూజలు నిర్వహించి మొక్కలు కూడా చెల్లించుకున్నారు.గత ఏడాది కంటే ఈ ఏడాది పండుగను ఘనంగా నిర్వహించారు.ఒకరికి మరొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్ అజ్మీర రాందాసునాయక్, భూక్యా శ్రీరాములు, కిషన్, రమణ, రవీందర్, హుస్సేన్,చిన్న తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రాముడిని సైతం మోసం చేసిన సీఎం కేసీఆర్

## -వరద ప్రభావిత ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేసిన భట్టి







**భద్రాచలం, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత భట్టి విక్రమార్క శనివారం భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని వరద ముంపు ప్రాంతాలను పరిశీలించి ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. కొత్తగూడెం - భద్రాచలం మధ్యన కిన్నెర సాని నది బ్రిడ్జిపై నుండి గోదావరిలోకి కొట్టు కుపోయిన నాగారంచెక్ డ్యాంను పరిశీలించారు. రెండు సంవత్సరాల క్రితం సుమారు రూ.16కోట్లతో నిర్మించిన చెక్‌డ్యాంను గోదావరి వరదల్లో కొట్టుకుపోవడం తెలంగాణ ప్రభుత్వ అవినీతికి నిదర్శనమని అన్నారు. ఈ చెక్‌డ్యాం నిర్మాణ సమయంలో ప్రజలు అనేక సార్లు నాసిరకం నిర్మాణాలు చేస్తున్నారని ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని, అధికారుల నిర్లక్ష్యం, నాసిరకపు పనులు చేసిన కాంట్రాక్టర్ నిర్వాకం వలనే గోదావరి నదిలో చెక్‌డ్యాంలు కొట్టుకుపోతున్నాయని, కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా అవుతుందని ఆరోపించారు. అదిలాబాద్ నుండి ఖమ్మం వరకు నిర్మించిన పాదయాత్రలో 15 సంవత్సరాల కిందట కట్టిన చెక్‌డ్యాంలు చెక్కు చెదరకుండా పటిష్టంగా కనపడుతున్నాయని, బీఆంఎస్ పాలనలో వేలాది కోట్ల రూపాయలతో నిర్మాణం చేసిన చెక్‌డ్యాంలు వరదల్లో కొట్టుకుపోవడం నిధులు గంగలో పోసినట్లు అయ్యిందని అన్నారు. అనంతరం భద్రాచలం చేరుకుని స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్యతో కలిసి కరకట్ట, విస్తా కాంప్లెక్స్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కరకట్ట వద్ద స్లూయిస్‌లను పరిశీలించి స్లూయిస్‌లు వద్ద పనిచేస్తున్న మోటార్‌లు నాణ్యత లోపంతో ఉండడం, అద్దెకు తీసుకురావడంతో కాలం వెళ్ళదీస్తున్నారే తప్ప స్లూయిస్‌ల సమీప ప్రాంతంలో ఉన్న విస్తాకాంప్లెక్స్ తదితర ప్రాంతాలను ముంపు నుండి ఏ విధంగా కాపాడాలనే ఆలోచన లేదని, ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వరదల సమయంలో ఈ ప్రాంతంలో వర్షపు నీరు చేరడం సమీప ప్రాంతంలో ఉన్న ఇండ్లు ముంపుకు గురి కావడం జరుగుతూనే ఉన్న దీనిపై ప్రభుత్వం కానీ, అధికారులు కానీ ప్రణాళిక బద్ధమైన, శాశ్వతమైన నివారణ చర్యలు తీసుకోకపోవడం చేతకాని ప్రభుత్వానికి నిదర్శనమని అన్నారు. అక్కడి నుండి నేరుగా దుమ్ముగూడెం మండలంలో పర్యటన సందర్భంగా పాతనారాయణపురం గ్రామంలో రైతు, కూలీలతో కలిసి వరినాట్లు వేశారు. ఈ సందర్భంగా వీరభద్రమ్మ అనే మహిళ కూలీ బీఎస్సీ నర్సింగ్ చదివానని, మరో మహిళ కుంజా నాగమణి బీ.కామ్ కంప్యూటర్స్ చేశానని ఎటువంటి ఉద్యోగం రాకపోవడంతో రైతు కూలీగా పనిచేస్తున్నానని తెలియజేశారు. మరికొంతమంది గిరిజన కూలీలు ఐటిడిఏ ద్వారా ఎటువంటి సహకారం అందడంలేదని, అనేక సంవత్సరాలుగా వ్యవసాయ పంపుసెట్ల కోసం ధరఖాస్తు చేసుకుని ఐటిడిఏ చుట్టూ తిరిగినా పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై స్పందించిన భట్టి విక్రమార్క మొద్దు నిద్రపోతున్న ఈ ప్రభుత్వాన్ని నాలుగు నెలల్లో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఇంటికి పంపిద్దామని, రాబోయేది ఇందిరమ్మ ప్రభుత్వమేనని అంటే పేదల ప్రభుత్వం అని మన ప్రభుత్వంలో మీ కష్టాన్ని తీరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం దుమ్ముగూడెం మండలం నుండి వెనుతిరిగి భద్రాచలంలోని పునరావాస కాలనీలకు చేరుకున్నారు. పునరావాస కాలనీల్లో తలదాచుకుంటున్న ప్రజల ఆవేదన చూసి చలించిపోయారు. పునరావాస కేంద్రాల్లో చిన్నపిల్లలు, వృద్ధులు తలదాచుకుంటుంటే వారికి కల్పించే వసతుల్లో ప్రధానమైన భోజన సౌకర్యమే మధ్యాహ్నం కాకుండా సాయంత్రం 3 గంటలకు పెట్టడం చాలా దారుణమైన పద్ధతని, మీకు చేతకాకపోతే మా కార్యకర్తలు భోజన వసతి కల్పిస్తారని దుయ్యబట్టారు. పునరావాస కేంద్రాల్లో భోజన వసతులు కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను డిమాండ్ చేశారు. జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, విఫ్ రేగా కాంతారావు వరద ప్రభావిత ప్రాంతాల పర్యటన పేర్లు చెప్పి చక్కర్లు కొడుతున్నారే తప్ప బాధితులను ఆదుకోవడంలో ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు.

భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో వరదల వలన ప్రాణనష్టం జరిగిందని, ఇది చాలా దురదృష్టకరమని, అధికార యంత్రాంగాన్ని సమయత్తం చేయకపోవడం అధికారులను బీఆర్ఎస్ పార్టీ నాయకుల సొంత పనులకు ఉపయోగించుకోవడం తప్ప ప్రజల కోసం పనిచేయడం గాలికి వదిలేశారని దీని వలనే ఇటువంటి విపత్కర పరిస్థితులు వచ్చినప్పుడు యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. వరద వలన నష్టపోయిన ప్రాంతాలకు అధికారులను వెంటనే పంపించి నష్టం అంచనా వేయించి నష్టపోయిన ప్రజలకు తగిన నష్టపరిహారం అందించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. ప్రజలకు నష్టపరిహారం అందించడంలో జాప్యం చేస్తే పెద్ద ఎత్తున ప్రజలు తిరుగుబాటు చేసే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను మర్చిపోవడం వెన్నతో పెట్టిన విద్య అని, గత సంవత్సరం భద్రాచలం ముంపు కాలనీలను సురక్షిత ప్రాంతానికి తరలించిన పునరావాస కాలనీలను రూ.1000కోట్లతో నిర్మించి అభివృద్ధి చేస్తామని చెప్పి సంవత్సరం దాటిందని, సీఎం మాటలు నీటి మూటలే తప్ప అమలుకు నోచుకోలేదని ఆరోపించారు.

# ఓటుహక్కుపై అవగాహన కల్పించాలి



## - మొబైల్ వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్ ప్రియాంక ఆల

**కొత్తగూడెం, జూలై 29 - ప్రభాతవార్త:**

ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ద్వారా ఓటు హక్కు వినియోగంపై ఓటరుకు అవగాహన కల్పించేందుకు మొబైల్ వాహనాలు ఏర్పాటు ద్వారా నమూనా ఓటింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఈవీఎం గోదామును తనిఖీ చేశారు.

అనంతరం ఓటుహక్కు వినియోగంపై అవగాహనకు ఏర్పాటు చేసిన మొబైల్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో ఐదు మొబైల్ వాహనాల ద్వారా నమూనా ఓటింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతీ ఓటరు ఈవీఎం ద్వారా ఓటుహక్కు వినియోగంపై అవగాహన పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూధన్ రాజు, తహాసీల్దార్‌లు శర్మ, నాగరాజు, కృష్ణ ప్రసాద్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సురేష్, బీజేపీ నుంచి లక్ష్మణ్ అగర్వాల్, సీపీఎం నుంచి బాలాజీ, బీఎస్పీ నుంచి యెర్రా కామేష్, అన్వర్, సతీస్‌కుమార్‌లు పాల్గొన్నారు.



# పునరావాస కేంద్రాన్ని సందర్శించిన జడ్జి భానుమతి

**కొత్తగూడెం లీగల్, జూలై 29 - ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు గత కొన్ని రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలు, వరదల కారణంగా ముంపునకు గురైన లోతట్టు ప్రాంత ప్రజలను ప్రభుత్వం నుంచి వారికి అందుతున్న కనీస సౌకర్యాల సందర్శన కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి శనివారం తెలంగాణ స్కూల్ పాత కొత్తగూడెంలో ఉన్న పునరావాస కేంద్రం, కస్తూర్బా బాలికల వసతి గృహం బూర్గంపాడులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు సందర్శించారు. అకాల వర్షాలు, గోదావరి వరదల కారణంగా బాధితులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతి, భోజన సదుపాయాల గురించి రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, రావిలాల రామరావు, పురుషోత్తంరావు, నిరంజన్‌రావు, నాగస్రవంతి, జ్యోతి విశ్వ కర్మ, మెండు రాజమల్లు, అనురాధ, రాజమణి, ఇమాం పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన జిల్లా అదనపు కలెక్టర్

**కొత్తగూడెం, జూలై 29 - ప్రభాతవార్త:**



జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్యతలు చేపట్టిన పి.రాంబాబు శనివారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించారు.

# గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పి.మణెమ్మ

**భద్రాచలం ప్రభాతవార్త:**



గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పి.మణెమ్మ బాధ్యతలు స్వీకరించారు. శనివారం డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్‌ను తన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. 1991వ సంవత్సరంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా నా యొక్క ఉద్యోగ ప్రస్థానం ప్రారంభమైందని, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిగా కొమరం భీం జిల్లా ఆసిఫాబాద్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై భద్రాచలంకు రావడం జరిగిందని, శనివారం పదవి బాధ్యతలు స్వీకరించానని, గిరిజన విద్యార్థుల చదువుపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి నా విధులు సక్రమంగా నిర్వహిస్తానని, అందుకు సిబ్బంది కూడా తనకు సహకరించాలని ఆమె అన్నారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ విభాగాల అధికారులు, వార్డెన్లు, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీడీఓ నరసింహారావు, పర్యవేక్షకురాలు ప్రమీలబాయియా సర్వేశ్వర దోరా, చలపతిరావు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు సకల సౌకర్యాలు అందించాలి: మంత్రి పువ్వాడ

## -వరద ప్రభావిత బాధితులకు పరామర్శ

**చర్ల ప్రభాతవార్త:**



వరద బాధితులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. శనివారం చర్ల మండలంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పర్యటించారు. భద్రాచలం నుండి హెలీకాప్టర్ ద్వారా లింగాపురం హెలీపాడ్‌కు చేరుకున్న ఆయన వరద ప్రభావిత గ్రామాలైన వీరాపురం, జీపీ పల్లి గ్రామాలలో పర్యటించి పునరావాస కేంద్రాలలో తలదాచుకున్న బాధితులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీసారు. వారికి ఏర్పాటు చేసిన భోజనాన్ని పరిశీలించి, నాణ్యమైన వంటకాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట జేసి కర్నాటి వెంకటేశ్వర్లు, తహసిల్దార్ భరణిబాబు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.